THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 — సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. — Regd. No. H. 92

సంపుటి: 19 సంచిక: 32 ** హైదరాబాద్, శుక్రవారం 4-2-1966 ** 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిగా	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

మధ్యప్రదేశ్ తాత్కాలిక గవర్నరుగా దీక్షిత్

భోపాల్, ఫిబ్రవరి 3

మధ్యప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పురుషోత్తమ్ వినాయక్ దీక్షిత్ నేడు తాత్కాలిక గవర్నరుగా ప్రమాణము స్వీకరించారు.

ఆరోగ్య కారణాలవల్ల మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ కె-సి-రెడ్డి ఏడురోజులు సెలవుపెట్టారు. ఈ ఏడురోజులు దీక్షిత్ గవర్నర్‌గా వ్యవహరిస్తారు. ఫిబ్రవరి 7వ తేదీన మధ్యప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాన్ని ప్రారంభిస్తారు.

మైసూరు రాష్ట్రంనుండి వచ్చిన సాంస్కృతికబృందం రవీంద్రభారతిలో సైనికులకై ఈ నెల 2,3 తేదీలలో సంగీత నృత్యప్రదర్శనల ఇచ్చారు.

వియత్నాం ఎజండాకు భద్రతాసమితి ఆమోదం

కాల నిర్ణయం లేకుండా సమావేశం వాయిదా

ఐక్యరాజ్యసమితి, ఫిబ్రవరి 3

తాము ప్రతిపాదించిన ఎజండాను భద్రతాసమితిచే అమెరికా ఆమోదింపచేయగలిగింది. కాని ఎట్టి నిర్ణయము లేకుండా సమావేశము వాయిదా పడింది. సమావేశము తరువాత ఎప్పుడు జరిగేదీ నిర్ణయించబడలేదు.

సంప్రదింపులకు వీలుగా సమావేశము వాయిదా పడినదని తిరిగి 10-15 రోజుల లోపల సమితి సమావేశము జరుగదని అమెరికా వర్గాల వారంటున్నారు.

సమావేశములో ఎవరు పాల్గొనాలి అనే విషయముమీద ఒక ఒప్పందము కుదిరిన మీదట సమావేశము తిరిగి జరుగుతుందని సమితి అధికారవర్గాల వారంటున్నారు.

ఫిబ్రవరి 6 న కేరళ నూతన గవర్నర్ ప్రమాణ స్వీకారం

త్రివేండం, ఫిబ్రవరి 3

కేరళ నూతన గవర్నర్ శ్రీ భగవాన్ సాహాయ్ ఇక్కడికి 6 ఫిబ్రవరి సాయంత్రం చేరుకొన్న వెంటనే ప్రమాణస్వీకారం చేస్తారు.

ప్రస్తుత గవర్నర్ శ్రీ ఎ. పి. జైన్ 6 ఫిబ్రవరి ఉదయం విమానము ద్వారా న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్ళిపోతారు.

రాష్ట్రానికి వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్

ఏర్పరచదలచినట్లు ఆర్థికమంత్రి శ్రీ చెన్నారెడ్డి వెల్లడి

కొత్త ఢిల్లీ, ఫిబ్రవరి 3

రాష్ట్రప్రభుత్వం వ్యవసాయ పరిశ్రమ కార్పొరేషనును ఏర్పరుచ నిశ్చయించినదనీ, కేంద్రపు అనుమతికి వేచి ఉన్నదనీ రాష్ట్ర ఆర్థికమంత్రి డా॥ చెన్నారెడ్డి వెల్లడించారు-

గోదావరిజిల్లా లఘుపరిశ్రమల సంఘంవారు సమర్పించిన విజ్ఞాపనపత్రానికి సమాధానం చెబుతూ, నాల్గవప్రణాళికలో పంచాయితీరాజ్ యాజమాన్యాన నాల్గవ ప్రణాళికలో 125కోట్లరూపాయలుఖర్చుచేయనిశ్చయించినదని చెప్పారు-

జిల్లాలలో పారిశ్రామిక సమస్యల పరిష్కారానికి అసిస్టెంట్ డైరెక్టర్లను జిల్లా లైజాన్ ఆఫీసర్లుగా నియమిస్తామన్నారు-

మధ్యవర్తి ద్వారా భారత చైనా వివాద పరిష్కారం

సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాష్ నారాయణ్ సూచన

కటక్ ఫిబ్రవరి 8

భారత-చైనాల మధ్యనున్న వివాదాన్ని పరిష్కరించాలని సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాష్ నారాయణ్ సూచించారు.

పరిస్థితులు మారినందున కొలంబో ప్రతిపాదనలు జరిపించటంవల్ల మేలు చేకూరదని అన్నారు. ఉభయపక్షాల వారిని సంప్రదింపులకు అంగీకరింపచేయుటకు మూడవరాజకీయ నాయకత్వం చాలదని, రుమేనియా, టాంజానియా, ఐక్యఅరబ్ రిపబ్లిక్‌లు ఇందుకు తగినదేశాలని శ్రీ జయప్రకాష్ సూచించారు.

ఇచ్చట జరిగిన ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ వీరి సూచనచేశారు.

కచ్ వివాదంలో బిటిష్ ప్రధాని విల్సన్, భారత-పాకిస్తాన్ సంఘర్షణలో కొసిగిన్ జోక్యంచేసుకుని రాజీ చేసినట్లే, మూడవ పార్టీవారు భారత-చైనా వివాదాన్ని పరిష్కరించగలరని వీరు చెప్పారు.

స్వగ్రామాలలో భూములున్న నగర వాసులు

రేషన్ సరుకులు తెచ్చుకొనుటకు అనుమతి

హైదరాబాద్, ఫిబ్రవరి 3

స్వగ్రామాలలో భూములుండి ప్రస్తుతం నగరంలో నివసిస్తున్నవారు తమ వినియోగానికి స్వంతభూమి పంటను తెచ్చుకొనుటకు వీలుకలిగిస్తూ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఒక ప్రకటన చేశారు.

స్వగ్రామంనుండి వీరు తమ పంటకు సంబంధించిన రేషన్ సరుకును తీసుకొని పోవుటకు అనుమతించమని అజిల్లా కలెక్టరుకూ, వీటిని నగరానికి తెచ్చుకోనిమ్మని నగర రేషనింగ్ ఆఫీసరుకూ, జిల్లాకలెక్టరుకూ రాష్ట్ర గవర్నర్ సూచనలిచ్చారు.

కరువుభత్యపు పెంపుదలకు ముఖ్యమంత్రి ఒప్పుకోలు

ఉద్యోగులు కోరుతున్నంత ఇవ్వలేమని వివరణ

హైదరాబాదు, ఫిబ్రవరి 3

రాష్ట్రాలు తమప్రభుత్వోద్యోగులకు కరువుభత్యం పెంచుటకు వీలుగా కేంద్రం ఆర్థికసహాయం ఇస్తామని వాగ్దానం చేయలేదనీ, కాని ఈ సమస్యను పరిశీలిస్తామని అన్నారనీ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇచ్చట వెల్లడించారు.

ముఖ్యమంత్రి కేంద్ర ఆర్థికమంత్రి ఏర్పరచిన రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశానికి హాజరయి ఉదయము నగరానికి చేరుకున్నారు.

పత్రికాప్రతినిధులతో ముచ్చటిస్తూ కేంద్రమే ఇబ్బందులలో ఉన్నదనీ, అందుచేత వారిచ్చే సహాయాన్ని గూర్చి ఆలోచించవలసి ఉంటుందనీ ముఖ్యమంత్రి అన్నారు.

ఈమధ్య ధరలు తగ్గుముఖంపట్టినట్లు కనిపిస్తున్నాయి గనుక పార్లమెంటులోనూ, పర్యటనలలోనూ వాగ్దానము చేసినది గనుక కేంద్ర ప్రభుత్వము తన వాగ్దానాన్ని నెల్లించుటకు ఉద్యోగుల కరువుభత్యం పెంచక తప్పటం లేదని ముఖ్యమంత్రి అన్నారు.

ధరల పెరుగుదలనుబట్టి కరువుభత్యం పెంచటంవలన సమస్య పరిష్కారము కాదని అదొక విష వలయాన్ని సృష్టిస్తుందని అన్నారు. ప్రభుత్వోద్యోగులు వేలాది ఉద్యోగాలలో ఒకభాగం మాత్రమేననీ, వీరికి కరువుభత్యము పెంచితే మిగిలిన ఉద్యోగులకు పరిహారము ఏమీ లభించటంలేదని అన్నారు.

సోషలిస్టు సమాజంలో యేదో ఒక స్థాయిలో ధరల స్థిరీకరణ జరుగాలని ప్రతివారికీ ఈధరలకే సరుకులు లభించేట్లు చూడాలనిచెబుతూముఖ్యమంత్రి ఇది చాల చిక్కుసమస్య అనీ, దానిని సాకల్యంగా పరిశీలించవలసి ఉంటుందనీ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల వేతనాల స్కేళ్ళు ఒకే పరిమాణంలో ఉండాలని తాము ఫుల్‌నాన్స్‌కమిషన్‌కు సూచించామని చెబుతూ ఉద్యోగి పనిచేసే ప్రదేశాన్నిబట్టి కరువుభత్యంలో భేదం ఉండవచ్చన్నారు.

మద్రాసు, మైసూరు రాష్ట్రప్రభుత్వాలు ఇస్తున్న ప్రమాణానికి కరువుభత్యాన్ని పెంచాలన్న రాష్ట్రప్రభుత్వోద్యోగుల కోర్కెను ప్రస్తావించి, అదనపు ఖర్చును భరించగల తాహతు రాష్ట్రప్రభుత్వానికి లేదన్నారు. ఇందుకు సుమారు మూడున్నర కోట్ల రూపాయలు అదనముగా ఖర్చవుతుందనీ ఉద్యోగులు ఇష్టపడితే రెండుకోట్ల రూపాయలమేర ఇందుకు ఖర్చుచేయుటకు తాముసిద్ధంగాఉన్నామనీ ముఖ్యమంత్రి స్పష్టంచేశారు. ప్రభుత్వోద్యోగులకు కరువుభత్యంపెంచితే ఉపాధ్యాయుల వంటి ఇతరప్రభుత్వోద్యోగులకు కార్పొరేషన్ ఉద్యోగులకూ ఈ సౌకర్యము కలుగచేయవలసి ఉంటుందనీ శ్రీ రెడ్డి అన్నారు.

కరువునివారణనిమిత్తం భారత్‌కు డచ్ ఆర్థిక సహాయం

అధికం చేసే యోచన

హేగ్, ఫిబ్రవరి 3

భారతదేశంలో కాటకపరిస్థితులవల్ల 15 కోట్లమంది ప్రజలు పస్తులకు లోనయ్యే ప్రమాదం వున్నందున డచ్ ప్రభుత్వం భారతదేశానికి ఆర్థిక సహాయం అధికంచేయాలని యోచిస్తున్నదని డచ్ విదేశీ వ్యవహారాలశాఖ దర్శి గతరాత్రి వెల్లడించారు.

ఇప్పటికి డచ్ ప్రభుత్వం భారత్‌కు కరువు నివారణ నిమిత్తము రూ 1,84,000 లను సహాయము చేసింది. ఆ సహాయాన్ని పెంచవలసిన అవసరం ఏర్పడిందని ఆయన డచ్ పార్లమెంటులో ప్రకటించారు.

కేంద్ర ఉద్యోగులకు కరువుభత్యం నేడే ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు కరువు భత్యాన్ని పెంచుతూ రేపు ప్రభుత్వము ప్రకటన చేయగలదని, ప్రస్తుతపరిస్థితులు సూచిస్తున్నాయి.

ఈ హెచ్చింపు 1 డిసెంబర్ 1965నుండి అమల్లోకి రాగలదు.

కేంద్ర ప్రభుత్వోద్యోగులు మొత్తం మూడులక్షలమందివున్నా వారిలో20.50 లక్షలమంది ఉద్యోగులు మాత్రమే ఈ హెచ్చింపువల్ల లాభం పొందుతారు.

ఆసుపత్రిలో కృశ్చేవ్

మాస్కో, ఫిబ్రవరి 3

సోవియట్ మాజీ ప్రధాన మంత్రి నికితాక్రుశ్చేవ్ గత కొన్ని మాసాల నుండి ఇక్కడ ఆసుపత్రిలో మూత్రపిండవ్యాధికి చికిత్స పొందుతున్నాడని అభిజ్ఞవర్గాలు వెల్లడిస్తున్నాయి.

మాజీ క్రెమ్లిన్ అధిపతి పరిస్థితి ఇప్పుడు కొంచెం క్లిష్టంగానే ఉందని ఆవర్గాలు సూచిస్తున్నాయి.

దాదాపు 10 ఏళ్లపాటు రష్యాలో తన వ్యక్తిత్వ ప్రభావాన్ని ఉద్ఘాటం చేసిన క్రుశ్చేవ్ 1964 అక్టోబరులో పదవీచ్యుతుడయిన తరువాత మాస్కోలోని దక్షిణప్రాంతంలోఉన్న రుబ్లెవ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

బనారస్ విద్యార్థులు పోలీసులమధ్య ఘర్షణ

42 మందికి గాయాలు, విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవాలు వాయిదా

వారణాసి, ఫిబ్రవరి 3

ఇక్కడ విద్యార్థులు పోలీసుల మధ్య జరిగిన ఘర్షణలో కనీసం పన్నెండుమంది విద్యార్థులు 31 మంది పోలీసులు గాయపడినారు.

ఒకపోలీస్ శకటంక్రిందపడి బనారస్ హిందూ విశ్వవిద్యాలయ విద్యార్థి ఒకరు చనిపోవడం ఈ ఘర్షణకు దారితీసింది.

బనారస్ విశ్వవిద్యాలయానికి రాష్ట్రపతి రాధాకృష్ణన్ రేపు రానున్నందున జిల్లాఅధికారులు ఏర్పాట్లు రిహార్సల్ జరిపారని ఆ సమయంలో ఇద్దరు విద్యార్థులు ఒక సైకిల్‌పై వెళ్ళుతుండగా ఒక పోలీస్ శకటం క్రిందికి ఆ సైకిల్ వచ్చిందని ఒక విద్యార్థి పైనుండి పోలీసు శకటం పోయి అతను చనిపోయాడని చెప్పబడుతున్నది. ఈ కల్లోల స్థితివల్ల రేపు జరుగవలసిన ఈ విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవం రాష్ట్రపతికి డిలిట్ డిగ్రీ ప్రదానం కాలనిర్ణయము లేకుండా వాయిదా పడింది.

విద్యార్థులు ఆ పోలీస్ శకటాన్ని అపి చుట్టు ముట్టారు. ఈ ఘర్షణలో అందుగల 31 మంది పోలీసుశాఖవారు లు ఒక అసిస్టెంట్ సూపరింటెండెంట్ గాయపడినారు. విశ్వవిద్యాలయము గేట్ వద్ద విద్యార్థులు పోగయినారు పోలీసులు వారిని చెదరగొట్టడానికి లాఠీ ప్రయోగించారు.

ప్రధాని శ్రీమతి గాంధి నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3

కేరళ ప్రభుత్వానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తమ బియ్యంరేషన్‌ను పదలుకొన్నారు కేరళ ఆహారపరిస్థితి బాగుపడేవరకు తాము బియ్యం వాడమని తాము ఇచ్చే పార్టీలందు బియ్యపు వంటకాలను ఉంచమని వీరు ప్రకటించారు. తమ బియ్యపురేషన్‌ను కేరళ కయి బియ్యం సేకరించే కేంద్ర కమిటీకి అందజేయుటకు అనుమతించారు.

...

సహాయక నస్సు మంత్రసానుల శిక్షణ

మహిళామహాసభనురాష్ట్రప్రభుత్వం నియోగించినట్లు వెల్లడి

హైదరాబాదు, ఫిబ్రవరి 3

ఆస్పత్రులకు సహాయక నస్సు మంత్రసానుల శిక్షణ బాధ్యతను ప్రభుత్వం ఆంధ్ర మహిళా సభకు అప్పగించిందని శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖు నిన్న తెలిపారు.

ఈ నిమిత్తమై మహిళా మహాసభకు జిల్లాకేంద్ర ఆస్పత్రులలో సౌకర్యాన్ని కలిగిస్తుంది. ఈ శిక్షణ కార్యక్రమానికి వలసిన పాలిసామరిఖ్యా పెట్టుబడి ఖర్చులను భారతప్రభుత్వము ఇవ్వగలదు శ్రీమతిదేశ్‌ముఖు ఇచ్చట మహిళా మహాసభ యొక్క విద్యామందిర్‌కు ప్రారంభోత్సవము చేశారు. మహాసభ కార్యక్రమాలు హైదరాబాదు,మదాసులలో విస్తృతి పొందుతున్నాయని త్వరలో తెలంగాణా ప్రాంతపు జిల్లాలకు గూడా విస్తరిస్తాయని తెలిపారు ఈనెల 6వ తేదీన మహబూబ్‌నగర్‌లో మహాసభ శాఖ ఏర్పరచబడుతుంది అచ్చటి మున్సిపాలిటీ మహాసభకై ఒక ఎకరం స్థలాన్ని విరాళముగా ఇచ్చింది ప్రొఫెసర్ మామిడిపూడి వెంకటరంగయ్య మహిళామహాసభ శాఖలకు పాలిటెక్నిక్‌ను ప్రారంభించాలని సూచనచేశారు.

.....

పాక్ హెలికాప్టర్ కూలి 25 మంది మృతి

ఢాక్కా, ఫిబ్రవరి 3

పాకిస్తాన్ ఇంటర్‌నేషనల్ ఎయిర్‌లైన్స్ విమానాలకు హెలికాప్టరు ఇక్కడికి 45 మైళ్ళ దూరములోగల ఫరీద్‌పూరువద్దకూలిపోయింది. దీనిలోగల వారిలో 25 మంది చనిపోయారు, ఒకరు మాత్రం బతికారు.

మహారాష్ట్రములో రేషనింగ్ వాయిదా

నాగపూరు, ఫిబ్రవరి 3

ధాన్య సేకరణకు నియమించబడిన అధికారుల రిక్తహస్తాలతో తిరిగిరావటంతో మార్చి 1 నుండి రేషనింగ్ ప్రవేశపెట్టాలన్న మహారాష్ట్ర ప్రభుత్వ సంకల్పం వమ్మై పోయింది. ఆ తేదీకి రేషనింగ్ అమలు జరపడంకోసం రాష్ట్ర వ్యవసాయ శాఖవారు ధాన్యసేకరణవిధానంద్వారా అనుకున్న మొత్తాన్ని సేకరించలేకపోయారు.

(యు. పి. ఎస్.)

ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ

హైదరాబాద్, ఫిబ్రవరి 3

1966 డిసెంబరు 5 వ తేదీన వాయిదా పడిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ తిరిగి 1966 ఫిబ్రవరి 14 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్ రోడ్‌లోని అసెంబ్లీ హాలులో సమావేశమవుతుంది.

.....

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం

హైదరాబాదు, ఫిబ్రవరి 3

1966 ఫిబ్రవరి 7 వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు అసెంబ్లీ భవనాలలోని అసెంబ్లీ హాలులో ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘ సమావేశం జరుగుతుంది.

దేశ్‌ముఖ్ దంపతులు

హైదరాబాదులో స్థిరనివాస ఉద్దేశ్యం

హైదరాబాద్, ఫిబ్రవరి 3

ఢిల్లీ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి డాక్టరు సి- డి- దేశ్‌ముఖు శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖు హైదరాబాదులో స్థిరపడుతారు. వచ్చే జనవరితో ఢిల్లీ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడవదిశాలాన్ని శ్రీ దేశ్‌ముఖు పూర్తిచేసుకుంటారు. అప్పుడు తాము ఢిల్లీనుండి హైదరాబాదుకు వస్తామని శ్రీమతి దేశ్‌ముఖు తెలిపారు.

హాజీపీర్ కనుమనుండి ఉపసంహరణ

సుప్రీంకోర్టులో కేసుపెట్టుటకు జనసంఘ నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3

పార్లమెంటు ఆమోదం లేకుండా హాజీపీర్, కార్గిల్, దిశ్వాల్ ప్రాంతాలను ఖాళీచేయ ప్రభుత్వము ఆంగీకరించినందుకు భారతీయ జనసంఘము సుప్రీంకోర్టులో ప్రభుత్వముపై కేసు పెట్టగలదు. జనసంఘము పార్లమెంటరీపార్టీ నాయకుడు అటల్ బిహారీ వాజ్‌పాయ్ ఈ సమాచారాన్ని తెలిపారు.

మేలో శ్రీ కామరాజ్ రష్యా పర్యటన

మద్రాసు, ఫిబ్రవరి 3

కాంగ్రెస్ ప్రెసిడెంటు శ్రీ కామరాజ్ మే నెలలో బయలుదేరివెళ్ళి సోవియటు యూనియన్‌లో మూడు వారాలపాటు పర్యటిచుతారని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

రష్యన్ లు ఘనముగాజరిపే కార్మిక విప్లవోత్సవదినము "మే"డే నాటికి ఆయన అచ్చటికి చేరవచ్చు.

రష్యా పర్యటనానంతరం శ్రీ కామరాజ్ అమెరికా సందర్శించుతారని అందుకై తగుకార్యక్రమాన్ని రూపొందించే ఏర్పాట్లు జరుగుతున్నాయని భావించబడుతున్నది.

(యు. పి. ఎస్.)

రాష్ట్రపతి పర్యటన

ఫిబ్రవరి 6 నుండి 8 వరకు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3

రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫిబ్రవరి 6 నుండి 8 వరకు ఆంధ్రప్రదేశ్ పర్యటిస్తారు.

ఆయన ఫిబ్రవరి 6 న విశాఖపట్నం చేరుకుంటారు. ఆ రోజు ఆయన విశాఖపట్నం, రాజమండ్రి, కాకినాడ ప్రాంతాలలో పర్యటిస్తారు. ఫిబ్రవరి 7 న ఆయన రాజమండ్రి, ఏలూరు, విజయవాడ ప్రాంతాలలో పర్యటిస్తారు. ఫిబ్రవరి 8 న ఆయన విజయవాడ, గుంటూరు ప్రాంతాలలో పర్యటిస్తారు.

అమెరికాకు విదేశాల వాలంటీర్లు

జాన్సన్ కొత్త ప్రతిపాదన

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 3

యు. ఎస్. అధ్యక్షులు జాన్సన్ కొత్తరకము శాంతిదళ నిర్మాణాన్ని ప్రతిపాదించారు. విదేశాలనుండి స్వేచ్ఛా వాలంటీర్లు యునైటెడు స్టేట్సుకు ఆహ్వానింపబడుతారు. వీరు తమ భాషా సంస్కృతిని అమెరికన్ పాఠశాలలు విశ్వవిద్యాలయాలలో బోధిస్తారు. అంతర్జాతీయ విద్య మరియు విదేశాలలో వ్యాధుల నివారణ కార్యక్రమములో భాగముగా ఈ ప్రతిపాదనను జాన్సన్ చేశారు-

శాంతి సంప్రదింపులకు పాకిస్తాన్ సూచన

మంత్రిపర్గ ప్రతినిధివర్గాన్ని పంపుమని కోరినట్లు అభిజ్ఞవర్గాల భావన

రావల్పిండి, ఫిబ్రవరి 3

శాంతి సంప్రదింపులకు ఈ నెలలోగాని, మార్చిలోగాని మంత్రివర్గ స్థాయిలో ప్రతినిధివర్గాన్ని పంపుమని పాకిస్తాన్ ప్రభుత్వం భారత ప్రభుత్వానికి సూచించినట్లు తెలియవచ్చింది.

ఈ సమావేశంలో కాశ్మీర్ సమస్యను కూడాచర్చించుటకు ఆరు అంగములున్న ఎజండాను కూడా ప్రతిపాదించినట్లు అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

ఉభయదేశాలమధ్య వ్యాపార ఆర్థిక సంబంధాల పునః ప్రారంభానికి భారతదేశంచేసిన ప్రతిపాదనకు పాకిస్తాన్ ప్రత్యామ్నాయంగా పాకిస్తాన్ ఈ నూతన ప్రతిపాదన చేసినట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

ఈ సమావేశం ఫిబ్రవరి 28-మార్చి 8 వ తేదీలమధ్య జరగితే బాగుంటుందని పాకిస్తాన్ ప్రభుత్వం సూచినట్లు తెలియవచ్చింది.

ఇండియా పాకిస్తాన్ విమానదళ అధిపతుల సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3

ఈ నెలరెండవవారములో ఇండియా పాకిస్తాన్ సేనానులు సమావేశమయినప్పుడు ఇండియా, పాకిస్తాన్‌ల విమానాలు ఒకరి భూభాగంపై మరొకరిని ఎగురడం వాయువరిధి ఉల్లంఘనలకు సంబంధించిన అంశాలు చర్చకువస్తాయి. ఈ సంప్రదింపులను ఉభయ దేశాల విమానదళ అధిపతులు జరుపుతారు.

తేయాకు కార్మికులపై పోలీసు కాల్పులు

సిలిగురి (ప. బెంగాల్), ఫిబ్రవరి 3

ఇక్కడికి 7 మైళ్ల దూరంలోఉన్న మొహర్ గేటు ప్రాంతంలో నిన్న వెయ్యిమంది తేయాకు తోటకార్మికులు గుంపును చెదరగొట్టే నిమిత్తం పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపారు.

స్థానిక తేయాకు తోటల ఎస్టేటులోని ఒక భవనంలోని అధికారులను ఈ కార్మికులు చుట్టుముట్టారు. తమకు రావలసిన బోనస్‌ను చెల్లించవలసిందని ఈ కార్మికులు విల్లుబాణాలతో పాటు ఆ భవనంపైకి దాడిచేశారు ఆ అధికారులను రక్షించడానికి పోలీసులు రాగానే కార్మికులు వారిని చుట్టుముట్టారు. పోలీసులపై రాళ్లు రువ్వారు, పోలీసులు బాష్పవాయు ప్రయోగం చేసినా ప్రయోజనం లేకపోయిందనీ తరువాత లాఠీచార్జీలో కొందరు కార్మికులు గాయపడినారని వివరాలు తెల్పుతున్నాయి

చివరకు గుంపును చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరిపారు. ఆ తరువాత అదనపు పోలీసుబలాలు చేరినాక పరిస్థితి అదుపులోకివచ్చింది. పోలీసులు 141 మంది కార్మికులను అరెస్టుచేశారు నేటినుండి తేయాకు తోటలను లాకౌటు చేస్తున్నట్లు మేనేజిమెంటు ప్రకటించింది.

న్యూస్‌ప్రింట్ ఉత్పత్తిని పెంచటానికి ప్రభుత్వ పథకాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3

న్యూస్‌ప్రింటు ఉత్పత్తికి కావలసిన "బాగిస్సీలు" విధిగా కొంత సరఫరా చేసే నియమంపై కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రివర్గంవారుపంచదారఫ్యాక్టరీలను నెలకొల్పటానికి కొత్తలైసెన్సులు మంజూరుచేయనిశ్చయించారు.

పంచదార ఉత్పత్తిలో వినియోగించబడే చెరకు నుండి బాగెస్సీ లభిస్తుంది. కేవలం వంటచెరకుగా వేగాక బాగెస్సీ కాగితం తయారికి, న్యూస్‌ప్రింటు ఉత్పత్తికి విద్యుత్ రంగంలో ఇన్సులేషన్ బోర్డుల తయారికి ప్రధాన వస్తువైవుంది.

ఈ సంవత్సరం పంచదార మిల్లుల నుండి సుమారు 100 లక్షల టన్నుల బాగెస్సీ లభిస్తుందని అంచనా వేయబడింది ప్రస్తుతం 1.8 లక్షల న్యూస్‌ప్రింటును ఉత్పత్తిచేసే ఐదు కాగితం మిల్లులు 8 వేల టన్నుల బాగిస్సీని ఉపయోగిస్తున్నాయి. త్వరలో ఏడాదికి 2 89 లక్షల టన్నుల న్యూస్‌ప్రింటును ఉత్పత్తి చేయగల 11 కాగితం మిల్లులు నెలకొల్పబడుతాయి.

దొంగసరుకును చేరవేసిన పోలీస్ పౌరులకు శిక్షలు

వార్సా ఫిబ్రవరి 3

"ఎమిలియా స్లాటర్" అన్న పోలీస్ సరుకుల నావకుచెందిన పదిమంది నావికులకూ, సరుకు దొంగతనముగా రవాణాచేసిన నేరానికి గైరియానా కోర్టు జైలు శిక్షలు విధించింది ఈశిక్షలపరిమితి 8నుండి80 నెలల వరకూ ఉన్నది-

వీరిలో ఒకరివద్ద 8600 డాలర్లు వున్నట్లు అధికారులు కనుగొనుటవల్ల, అసలు రహస్యం బైటపడింది.

లొంబాయిలో కస్టమ్స్ అధికారుల కనుగప్పి వీరు 708 విస్కీసీసాల పెట్టెలను దొంగతనముగా భారత దేశానికి చేరవేశారు.

వీరు హాంబర్గులో 20 వేల డాలర్లు అప్పుచేసి ఆటోట్రుపులో విస్కీ సీసాలు కొన్నారు.

యాలాలలో 121 బస్తాలవడ్లు 18 బస్తాల బియ్యం పట్టుబడి

హైదరాబాదు, ఫిబ్రవరి 3

హైదరాబాద్‌జిల్లా తాండూరు తాలూకాలోని యలాల గ్రామంలో భారతరక్షణ నిబంధనలక్రింద 18 బస్తాల బియ్యం 121 బస్తాల వడ్లు స్వాధీనం చేసుకొనబడినవి.

యాలాల గ్రామంలోని యిద్దరు మోతుబరివ్యవసాయదారులు కె రామకృష్ణయ్య, టి. వీరయ్య పరిసరగ్రామాల చిన్నరైతులనుండి బియ్యము వడ్లు కొని బ్లాక్‌మార్కెట్ వ్యాపారాన్ని చేస్తుండేవారు. వీరు సేల్సుటాక్స్ చట్టంక్రింద రిజిస్టరయిన వ్యాపారస్తులుకారు. ఈ సమాచారం అందగానే తాండూరు అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ ఎం. ఎ. వలి ఈ గ్రామానికి వెళ్ళి పోలీస్ సహాయముతో ఆ ఇద్దరు వ్యవసాయదారులు దాచిన నిల్వలు కనుగొని స్వాధీనం చేసుకున్నారు. నిందితులు పోలీసు కస్టడీలో ఉన్నారు,

నిస్సైనికమండలంలో చైనా యుద్ధ కార్యకలాపాలు

భారత ప్రభుత్వం హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3

భారతసరిహద్దుకు దగ్గర పశ్చిమ, మధ్య తూర్పు విభాగాలలో చైనా మళ్ళీ దురాక్రమణవాంఛతో యుద్ధ కార్యకలాపాలను సాగిస్తున్నందుకు భారతప్రభుత్వం చైనాను హెచ్చరించింది.

నిన్నఇక్కడ చైనా దౌత్యకార్యాలయంలో అందజేసిన ఒక పత్రములో భారతప్రభుత్వము తన నిరసన తెలుపుతూ సరిహద్దులోని పశ్చిమ విభాగంలో డిసెంబరు 11 జనవరి 15 మధ్య చైనా సైనికులు 10 మార్లకు పైగా చొచ్చుకరావడానికి ప్రయత్నించారని అలాంటి దురాక్రమణ పూరిత కార్యకలాపాలను వెంటనే కట్టిపెట్టడము మంచిదని హెచ్చరించింది

తరచుగా చైనా భారతసరిహద్దును ఉల్లంఘిస్తూ కవ్వింపు చర్యలతో సరిహద్దులలో ఉద్రిక్తతను రెచ్చగొట్టి ఉభయ దేశాలమధ్య సంబంధాలను క్లిష్టంచేస్తున్నది.

ఇక 3రికిలో మీటర్ల నిస్సైనిక మండలంలో చైనీస్ దళాలు చురుకుగా యుద్ధ కార్యకలాపాలు సాగిస్తున్నవి. దౌలత్‌బేగ్ ఓల్డీ ఇంకా ఇతర స్థానాలకు అభిముఖంగా చైనా సైనికులు కొత్తగా తమ ప్రతిఘటనా స్థానాల్ని పునర్నిర్మించుకుంటున్నారని భారత ప్రభుత్వం తనప్రకటనలో వివరించింది.

---

35 క్వింటల్‌ల బియ్యం లారీతోసహా పట్టుబడి

పోలీసులచే ఇద్దరి అరెస్టు

హైదరాబాద్, ఫిబ్రవరి 3

కాచిగూడాలోని ఎముకలఫ్యాక్టరి మరియు ఎరువులయజమాని సయ్యద్ ఒమర్ లారీడ్రైవర్ జానిమియా, రేషనింగ్ ప్రాంతమగు హైదరాబాద్‌కు అనుమతి లేకుండా బియ్యాన్ని తీసుకొని వచ్చినందుకు రేషనింగ్ ఉత్తర్వుమరియు భారత రక్షణ నిబంధనల క్రింద అరెస్టు చేయబడినారు. వీరు 35 క్వింటల్‌ల బియ్యం లారీలో హైదరాబాదుకు తెస్తుండగా బియ్యాన్ని మరియు లారీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈకేసుదర్యాప్తు జరుగుతున్నది.



ఒలింపిక్ పెన్స్ మిక్కిలి సౌగర్యమైనవి. దృఢమైనవి. విశేషమైనవమానాలు కలవు. మన్నికగా వ్రాయును.
వెల: రు. 2/65 పై.
సోల్ డిస్ట్రిబ్యూటర్స్:
జీలెన్ అండ్ కం.
58/59 కుర్లా-అంధేరీరోడ్, బాంబే-50 ఏ. ఎస్. అన్ని ముఖ్యపట్టణాల్లో బ్రాంచీలుకలవు.

సవరణ

1966 జనవరి 17 తేదీ పత్రిక 3వ పేజీ 1, 2 కాలములలో ప్రకటించిన ఎస్. ఎస్. బీడీ ఫ్యాక్టరీ షేడ్ మార్కు నోటీసులో 6వ లైనులో శ్రీ. ఎస్. ఎస్. కిషోర్ సుద్దేశించి అని యున్నదానిని శ్రీ ఎస్. ఎస్. రాజకిషోర్ సుద్దేశించినట్లుగా సవరించి చదువుకోగలరని కోరుచున్నాము.

11వ సంయుక్త వారం
నేడే చూడండి

రుద్రమాంబా ఆర్ట్ పిక్చర్స్ వారి
జమీందార్
అద్భుత అపురూప చరిత్రాధారిత చిత్రం.
వర్ణనాతీతం. మధుసూదనరావు
నిర్మాత తిమ్మారెడ్డి కృష్ణమూర్తి
సాగర్ అంజలి
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-15, 6-00, 9-30

అద్భుతాకర్షణ

సాగర్ టాకీసులో

భారతప్రధానిగా శ్రీమతి ఇందిరా గాంధి ప్రమాణస్వీకారం చేసిన వార్తా చిత్రం మరియు కీ॥ శే॥ లాల్ బహదూర్ శాస్త్రి అస్తికలు గంగాజలాలలో నిమజ్జనచేయు చిత్రం చూపించబడుచున్నవి.

—వాడీ రిలీజ్

2లవ వారం
ఎన్నడూ చిత్రీకరించిన విమాత్న కథా వస్తువులో విజయవంతంగా నడుస్తున్న చిత్రం.
రామానంద్ సాగర్ వారి:
ఆర్జూ
(ఈస్టుమన్ కలర్)
సంగీతం: శంకర్ జైకిషన్
తా: రాజేందర్ కుమార్, సాధన, ఫిరోజ్ ఖాన్, నజీమా, నజీర్ హుసేన్, మెహమూద్.
జమ్ఖుద్ - హైదరాబాద్
(పర్ కండిషన్డు)
రోజు 3 ఆటలు 2-30, 6-00, 9-30
-కపూర్ చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్.

చాంద్రి విశ్వావసు సం॥
మాఘ శుద్ధ చతుర్దశి
రా 1-20 పునర్వసు ప 2-31
రావ 9-31 మొ॥ 10-55 వరకు
(శాలివాహనశకము:15-11-1887)
4-2-1966 శుక్రవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

4 ఫిబ్రవరి 1966 శుక్రవారం

రొడీషియా - ఆర్థిక ఆంక్షలు

—(o)—

దక్షిణ రొడీషియాకు వ్యతిరేకముగా రెండు మూడురోజుల క్రిందట ఇంగ్లండు ప్రభుత్వము కొన్ని ఆర్థిక ఆంక్షలు విధించినది. దక్షిణ రొడీషియాకు వ్యతిరేకముగా ఇంగ్లండు ప్రభుత్వము విధించిన యీ ఆర్థిక ఆంక్షలు ప్రత్యేకముగా యెగుమతి-దిగుమతి వాణిజ్యానికి సంబంధించినట్టివి. బిటన్ రెండు మూడు రోజుల క్రిందట విధించిన యీ ఆర్థిక ఆంక్షల కారణముగా బిటన్ - రొడీషియాల మధ్య యిక అన్ని విధాలయిన యెగుమతి-దిగుమతులు పూర్తిగా నిలచిపోగలవని భావించబడుచున్నది. రెండు రోజుల క్రిందట అమలులోనికి వచ్చిన యీ ఆర్థిక ఆంక్షల ఫలితముగా బిటన్ నుండి రొడీషియాకు అన్ని యెగుమతులు, రొడీషియా నుండి బ్రిటన్‌కు అన్ని దిగుమతులు పూర్తిగా నిలచిపోయి, యీ రెండు దేశాలమధ్య వాణిజ్యము స్తంభించిపోయినచో దక్షిణ రొడీషియాలోని అత్యధిక సంఖ్యాక ఆఫ్రికన్ ప్రజల విముక్తిని, స్వాతంత్ర్యాన్ని ఆశిలషించుచున్న స్వాతంత్ర్య ప్రియులందరికి కొంత సంతృప్తి కలుగగలదు. అయితే రొడీషియాకు వ్యతిరేకముగా బిటన్ విధించిన యీ వాణిజ్య ఆంక్షలు యెంతవరకు చిత్తశుద్ధితోను, పటిష్ఠముగాను అమలు జరుగగలవో వేచి చూడవలసియున్నది.

నిజానికి దక్షిణ రొడీషియాలోని అల్పసంఖ్యాక శ్వేతజాతి వర్గపు దురహంకార ప్రభుత్వానికి వ్యతిరేకముగా బిటన్ యిటువంటి ఆంక్షలను యింతకు ముందెన్నడో విధించవలసి యుండెను. కాని బిటన్ ప్రభుత్వము ప్రత్యేకించి బ్రిటన్ ప్రధాని మిస్టర్ విల్సన్ పాల్గొనినాడు; అయితే రొడీషియా సమస్య పరిష్కారానికి యీ సమావేశము యెంతమాత్రము సహాయపడలేకపోయినది.

దక్షిణ రొడీషియాలోని అల్పసంఖ్యాకవర్గమైన శ్వేతజాతి ముఠా నాయకుడు ఇయాన్ స్మిత్‌ను ప్రధాన మంత్రి పదవి నుండి వైదొలగించినట్లు బిటన్ ప్రకటించుచున్నది; కాని నిజానికి ఇయాన్ స్మిత్ అధికారము నుండి తొలగలేదు; బిటన్ ప్రతినిధి అయిన రొడీషియా గవర్నర్ నామమాత్రముగా మాత్రమే కొనసాగుచున్నాడు. దక్షిణ రొడీషియాలో యేర్పడిన యీ రాజకీయ ప్రతిష్టంభనను తొలగించివేసి, అక్కడి అధిక సంఖ్యాక ప్రజలయిన ఆఫ్రికనులకు స్వాతంత్ర్యమును, అధికారమును దత్తము చేయడము బిటన్ విధి; యెన్ని మాటలు చెప్పినప్పటికిని బ్రిటన్ యీ విధినుండి తప్పించుకొనలేదు; బిటను అమలు జరిపిన ఆర్థిక ఆంక్షలు యీ విధి నిర్వహణలో మొదటి అడుగులు మాత్రమే. బిటను మార్గములోనే అమెరికా గూడ దక్షిణ రొడీషియాకు వ్యతిరేకముగా ఆర్థిక ఆంక్షలను విధించగలదని తెలియుచున్నది; యిప్పటికే ఆయుధాలు, పెట్రోలియం వస్తువులు, విమానాల యెగుమతిని అమెరికా నిలిపివేసినది. అమెరికా ఆర్థిక ఆంక్షలు పటిష్ఠముగా అమలు జరిగి రొడీషియాలోని అక్రమ ప్రభుత్వము మరింత లొంగిపోగలదని ఆశించుచున్నాము.

--

జంట నగరాలలోని పది కేంద్రాలలో నీరాపాపులు

హైదరాబాద్, ఫిబ్రవరి 3

హైదరాబాద్-సికింద్రాబాదు నగరాలలో త్వరలోనే పది కేంద్రాలలో నీరాపాపులను తెరువనున్నారు.

రాష్ట్ర ఖాదీబోర్డు కార్యదర్శి శ్రీ యస్ నారాయణప్ప నిన్న పోచంపల్లిలో కాటిబెల్లం పారిశ్రామికసహకార సంఘానికి ప్రారంభోత్సవం చేస్తూ పై అంశాన్ని వెల్లడించారు.

నిన్నటి ప్రారంభోత్సవానికి ప్రధాన అధికారి శ్రీ యస్. వేములు నీరా వ్యవస్థాపకులు శ్రీ జి నారాయణ కూడా హాజరయినారు.

కాటిబెల్లం పారిశ్రామిక సహకార సంఘం జంటనగరాలలోని పది కేంద్రాల నీరాపాపులకు ప్రతిరోజూ నీరాను సరఫరా చేయగలదు.

--

కస్టమ్సు అధికారులు స్వాధీనపరచుకున్న వస్తువులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

గడిచిన సంవత్సరం డిశంబరు నెలలో కస్టమ్సు అధికారులు మొత్తంమీద సుమారు 89 లక్షల 58 వేల రూపాయలువిలువ చేసేవస్తువులనుస్వాధీనపరచుకున్నారు. అంతకు ముందు సంవత్సరము లో ఇదే నెలలో సుమారు 58 లక్షల రూపాయలు ఖరీదుచేసే వస్తువులను కస్టమ్సు అధికారులు స్వాధీనపరచుకోడము జరిగింది.

సుమారు 8 లక్షల 20 వేల రూపాయలు ఖరీదుచేసే బంగారాన్ని కస్టమ్సు అధికారులు ఈ నెలలో స్వాధీనపరచుకున్నారు. అంతకు ముందు సంవత్సరంలో ఇదే నెలలో కస్టమ్సు అధికారులు సుమారు 14 లక్షలరూపాయలు ఖరీదు చేసే బంగారం స్వాధీనపరచుకున్నారు.

17 కేసులలో న్యాయస్థానాలు తీర్పులిచ్చాయి; వేరస్తులకు శిక్ష, జుల్మానా విధించబడింది.

1965వ సంవత్సరములో కస్టమ్సు అధికారులు మొత్తం 8,006 కిలోగ్రాముల బంగారం స్వాధీనపరచుకున్నారు. ఇత ఎక్కువగా బంగారాన్ని ఇంతకు ముందెన్నడు స్వాధీనపరచుకోడము జరగలేదు. 1964 లో 2 425 కిలోగ్రాముల బంగారాన్ని స్వాధీనపరచుకున్నారు.

1965 లో కస్టమ్సు అధికారులు స్వాధీనపరచుకున్న బంగారం, యితర వస్తువుల మొత్తం ఖరీదు సుమారు రూ॥ 4,68 లక్షలు. 1964లో స్వాధీనపరచుకున్న బంగారం ఇతర వస్తువులు, మొత్తం విలువ సుమారు రూ॥ 8,65 లక్షలు వుంది.

యువతి ఆత్మహత్య

సికింద్రాబాదు, ఫిబ్రవరి 3

చిలకలగూడానివాసిని శ్రీమతి నళిని వయస్సు 28 సంవత్సరాలు వంటికి నిప్పంటించుకొని నిన్న చనిపోయింది. ఈమెకు ముగ్గురు పిల్లలుకలరు. పోలీసు కేసు దర్యాప్తు చేస్తున్నది.

సనత్‌నగర్ సాంస్కృతిక సంఘ అష్టమ వార్షికోత్సవాలు

(మా విలేఖరి)

హైదరాబాదు, ఫిబ్రవరి 3

సనత్‌నగర్ సాంస్కృతిక సంఘం వారు మంగళవారం (1-2-66) సాయంకాలము రవీంద్రభారతిలో తమ అష్టమ వార్షికోత్సవం జరుపుకున్నారు.

నియమిత కాలము 6-30(సాయంకాలం) గంటలయినా వేనవుకున్నట్లు అలస్యంగానే ప్రారంభమయింది. నియమితకాలాన్ని అతిక్రమించటం నేటి అమెచ్యూర్ నాటక సమాజాలవారికి సర్వసామాన్యమైపోయింది!

సంఘ ఉపాధ్యక్షులు శ్రీ. ఎ. సీతారామిరెడ్డి, బి. జాన్, జాకెట్లా, ఎమ్. ఎల్. సి. ఆలస్యానికి క్షమించమని కోరుతూ, విన్సెంట్‌గారి ప్రార్థనా గీతంతో సభా ప్రారంభం చేశారు.

"ఇది అష్టమ వార్షికోత్సవం ఇప్పటికి ఈ సంఘంవారు శతాధిక నాటకాలు ప్రదర్శించి ఎన్నో బహుమతులు కూడా పొందాము" అని సంఘం గురించి రెండుమాటలుచెప్పి ముఖ్యాతిథిగా అహ్వానించబడిన శ్రీ మహారథిగారిని ప్రసంగించవలసిందిగా కోరారు, ఉపాధ్యక్షులు.

"ఆధునిక సమాజంలో ఎన్నో కొత్త కొత్త సమస్యలు తలెత్తుతున్నాయి. వాటిని ఎదుర్కొనవలసిన బాధ్యత నేటియువకులం వారిమీద వుంది. సినిమా వ్యామోహం ఎక్కువై నాటకాలకు తగినంత న్యాయం చేకూర్చటంలేదు. అనుకరణ జాడ్యం పూర్తిగా తగ్గి, సమకాలీన సమస్యలను యిటి వృత్తాలుగా తీసుకోవాలి! నాటక సమాజాలవారు కానీ, యువ రచయితలు కానీ ఈ లక్ష్యాన్ని తమ గమ్యంగా పెట్టుకోవాలి!" అని సభా సదులకు శ్రీ మహారథిగారు విజ్ఞప్తి చేశారు.

ఆ తరువాత సభాధ్యక్షులు శ్రీ కళాప్రపూర్ణ గిడుగు వేంకటసీతాపతి గారు నేటి నాటకాల గురించి క్లుప్తంగా సమీక్షచేశారు. సినిమాలవలన నాటకాలు ఒకవిధంగా దెబ్బతింటున్నాయనటం నిజమైనప్పటికీ, నాటకాలలోని లోటుపాట్లు సర్దుకోబడ్డాయనీ, మునుపటికంటే మెరుగయ్యాయనీ వారు అన్నారు సినిమాలు, నాటకాలు, రేడియో నాటికల సంబంధ సామ్యాల గురించి హాస్యరస ధోరణిలో ఎంతో చక్కగా ముచ్చటించారు, అధ్యక్షులు శ్రీ సీతాపతిగారు.

ఒక చిన్నవిషయం మొట్టమొదట సభాధ్యక్షులుగా ఆహ్వానించబడిన శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి, మేయరుగారు, సభాలంలో రానందున డాక్టరు కళాప్రపూర్ణ గిడుగు సీతాపతిగారిని అధ్యక్షులుగా ఎన్నుకోవటం జరిగింది. ఏ వేళకైనా తప్పకవస్తామనివాగ్దానం చేసిన మేయర్ శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డిగారు కార్యక్రమము తొమ్మిదిన్నరలోపున కూడా రాలేకపోయారు. నిజంగా విచారించతగ్గ విషయం.

నాటకం ప్రారంభించేసరికి దాదాపు 8-30 గంటలయింది. 6-30 గంటలకు అని ప్రకటించబడిన నాటకం 8-30 గంటలకు?!

"చిల్లరకొట్టు చిట్టెమ్మ" నాటకం కొత్తది కాకపోయినా, నటులస్థాయి తగ్గ పాత్రలుండటంవలన, దీని ఎన్నిక జరిగి వుండవచ్చునని పిస్తుంది.

చిల్లరకొట్టు చిట్టెమ్మగా కుమారి విజయలోస్ పాత్రపోషణ సమర్థనీయంగావుంది.

దత్తు పాత్రధారి శ్రీ చలపతిరావుగారి నటన సినిమాటిక్‌గావుంది. వాచకంలో విరిశాకృషిచేయవలసిన అవసరంవుంది.

బంగారంగా శ్రీ సీతారామయ్యగారు, చిట్టెమ్మ భర్తగా శ్రీ భానుమూర్తిగారు నిండుగానూ, చాలా సహజంగాను నటించారు.

పున్నయ్యగా శ్రీ సత్యనారాయణ రాజుగారు, పునగులకెట్టిగా శ్రీ హరిశ్చంద్రరావుగారు వాస్తవ జీవితంలో మనం కలుసుకొనే వ్యక్తులవలె అత్యంత సహజంగా నటించారు. నటించారనటంకంటే జీవించారంటే బాగుంటుంది.

హుష్టారుగా శ్రీ సత్యనారాయణమూర్తిగారు చిగవంచిండుగావున్నా నటనలోను, వాచకంలోనూ ఇంకా బాగా కృషిచేయాలి.

శ్రీ భానుమూర్తిగారి దర్శకత్వంలో చక్కని టీమ్‌వర్కు చూపించారు నటులు. భానుమూర్తిగారు నిజంగా ప్రతిభావంతులైన దర్శకులు సంగీతం అంతగావిన పొంపుగాలేదు ఆహార్యం, రంగాలంకరణ చెప్పుకోదగ్గవిగా వున్నవి.

మొదటి రంగం తరువాత తమ వార్షికోత్సవసంచిక 'అష్టమి' డాక్టరు కళాప్రపూర్ణ శ్రీ గిడుగు వేంకట సీతాపతిగారిచేత ఆవిష్కరింపజేయటం ఎంతైనా సముచితంగావుంది 'అష్టమి'ని శ్రీ శాస్త్రి గారికి అంకితచేయటం సంతోషించదగ్గ విషయం "అష్టమి" నాటక సంఘంవారి వార్షికోత్సవ సంచిక అయివుండీ ప్రత్యేక నాటక వ్యాసాలేవీ లేకపోవటం, వెలితిని కన్పింపజేస్తూ వుంది.

రత్నానికి పూచీ

కొనుగోలు దారులకు అభయం

హాంబర్గు, ఫిబ్రవరి 8

రత్నాన్ని కొనాలనుకోవటం ధనమున్నంత మాత్రాన తేలికగాదు, ఎన్నుకోవటములోనే కష్టము. ఇక రత్నానికి విలువగట్టటమంటే సవాలక్ష సమస్యలే ఉత్పన్నమౌతాయి. కృత్రిమ రత్నాలు రంగములో ప్రవేశించటముతో రత్నమేదో రాయేదో తెలుసుకోవటము కొంచెము తికమకే అయిందని చెప్పాలి. అందుకే పశ్చిమ జర్మనీలోని ఒక రత్నాల సంస్థ తమ అమ్మే ప్రతి రత్నంతోనూ పూచీ పత్రాన్నిస్తున్నది.

ఈమధ్య ప్రాంక్‌ఫర్టులోని రత్నాల సంస్థ ఒకటి, వ్యాపార రంగములో విచిత్రమైన విధానాన్నే నెలకొల్పింది. ఆసంస్థనుంచి వెలువడిన రత్నాలను కొనుగోలు చేసేవారికి, ఆరత్న విశేషాలు తెలిపే ఒక పూచీపత్రం ఇవ్వబడుతుంది. తర్వాత కొంతకాలానికి, ఆ రత్నాన్ని కొన వారు, మరోమేలు జాతి రత్నాన్ని పొంద దలచుకుంటే, రత్న పరీక్షల చీకాకు లేకుండా, ఆ పూచీ పత్రాన్ని చూపి, తనవద్దనున్న రత్నాన్నిచ్చి మరోమేలు జాతిరత్నాన్ని పొందవచ్చు. అయితే ఈ విధానాన్ని వ్యాపార రంగములోని కొందరు హర్షిస్తున్నారు, కొందరు చులకన చేస్తున్నారు.

పశ్చిమ జర్మనీలో తరచు రత్నాల వ్యాపారము ముమ్మరముగా సాగుతుంది. హోదా అని భావించో, అందముగా ఉంటాయనో, లేదా సంపదను ఆ విధముగా చేరాలనే సంకల్పముతోనో చాలామంది ప్రజలు రత్నాలను కొంటుంటారు. అయితే కృత్రిమ రత్నాలు రంగములోకి ప్రవేశించటముతో రత్నమేదో, రాయేదో సందేహాలు రేగి, మోసము జరుగుతుందేమోనని చాలామంది భయపడుతున్నారు. అటువంటివారికి ఈపూచీ పత్ర విధానము గుండెనిబ్బరము కలిగిస్తున్నది. స్వయముగా రత్నాల దుకాణానికి వెళ్ళకుండానే పోస్టు బాక్సారా వీటిని తెప్పించుకోవటానికి ఈపూచీ పత్రము నిర్భయతను చేకూర్చింది.

అయితే, ఈ విధానాన్ని ప్రవేశపెట్టింది ఒక చిన్నతరగతి రత్నాల సంస్థ పశ్చిమ జర్మనీలో రత్నాల వ్యాపారమంతా పెద్ద పెద్ద సంస్థలచేత నిర్వహించబడుతుంది, రత్న పరీక్షచేసే విషయములోనూ, తగు సలహాలు ఇచ్చే విషయములోనూ, ఈసంస్థలు, రత్న వర్తకుల సంఘాలు ఇంతవరకు గణన కెక్కాయి. చిన్నతరగతి సంస్థ పూచీ పత్రాన్ని ప్రవేశపెట్టటముతో వీరి సలహాలు పుచ్చుకునే వారుండరేమో అనే అనుమానాలు పట్టుకుని ఆవిధానము గర్హణీయముగాదని నినాదాలు ప్రారంభించారు.

ఏమైనా రత్నాలను కొనేవారికి పూచీ పత్ర విధానము నచ్చింది. పెద్ద పెద్ద సంస్థలుగూడా అందుకుతలొగ్గక తప్పదేమో. (యు పి ఎస్.)

హయత్‌నగర్‌లో కొబ్బరినూనె పరిశ్రమ

డా. చెన్నారెడ్డిచే ప్రారంభోత్సవం

హైదరాబాదు, ఫిబ్రవరి 8

తక్కువ పెట్టుబడితో నెలకొల్పబడే లఘుపరిశ్రమలలో గ్రామీణ ప్రజలకు ఎక్కువసంఖ్యలో ఉద్యోగాలు లభించే అవకాశాలువున్నాయని ఆంధ్రప్రదేశ్ క్రమంగా పారిశ్రామిక అభ్యున్నతిని సాధిస్తున్నదని, ఈలఘుపరిశ్రమలు గ్రామాలలో కొత్తమార్పును తెస్తేందుకు తోడ్పడ గలవని ఆర్థిక పరిశ్రమల మంత్రి డా॥ యమ్. చెన్నారెడ్డి ఇక్కడ అన్నారు.

మొన్న హయత్‌నగర్‌లో డా॥ యం. చెన్నారెడ్డి ఒక కొబ్బరినూనె పరిశ్రమకు ప్రారంభోత్సవం చేస్తూ పైవిధంగా ప్రసంగించారు.

హైదరాబాదు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి పరిశ్రమను నెలకొల్పడం ఇది మొదటిసారి రు. 25 వేల విలువగలయంత్రసామగ్రితోపాటు మొత్తం రు. 2లక్షల పెట్టుబడితో ఈ పరిశ్రమను నూర్ పరిశ్రమల యజమానులు నెలకొల్పుతున్నారు.

ఈ ప్రారంభోత్సవానికి హైదరాబాదు జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ యమ్. భోజ్. రెడ్డి అధ్యక్షత వహించారు. గ్రామాల్లో పరిశ్రమల అవశ్యకత చాలావుందని, నూర్ పరిశ్రమల సంస్థ ఇలాంటి పరిశ్రమను నెలకొల్పినందుకు అభినందిస్తున్నానని ఆయన అన్నారు.

తర్వాత సమితి అధ్యక్షులు శ్రీ ప్రభాకర్ రెడ్డి వందన సమర్పణము చేశారు.

+—

ఇద్దరికి తుపాకి కాల్పులవల్ల గాయాలు

హైదరాబాదు, ఫిబ్రవరి 8

కడపజిల్లా దేవదురు గ్రామములో రెండువర్గాలు ఘర్షణపడటంలో ఇద్దరికి తుపాకిగుండ్ల గాయాలు తగిలినవి. ఒకగోడమగూర్చి ఈవర్గాలకు తగాదా వచ్చింది.

గోవానుండి ఎగుమతైన ముడి ఇనుము పెరుగుదల

గత సంవత్సరం కంటె 23 శాతం అధికమైనట్లు ప్రభుత్వ ప్రకటన

పాంజిం, ఫిబ్రవరి 8

1965 వ సంవత్సరంలో మున్నెన్నడూ ఎగుమతి కానంత ముడి ఇనుము గోవానుండా ఎగుమతిఅయింది. 1964 వ సంవత్సరంలో ఎగుమతిఅయిన దానికన్న ఈ సంవత్సరపు ఎగుమతి 23 శాతం అధికం.

ఎగుమతి అయిన ముడిఇనుములో మూడింట 70వంతులను జపానుకొన్నది

1964 లో 1,63,449 టన్నులు, 1965లో 1,91,787 టన్నులు మాంగనీసు, ఫేరోమాంగనీసు ఖనిజము గోవా రేవునుండా ఎగుమతి అయినది.

1965 లో జపానుకు 49,95,008 టన్నులు, పశ్చిమజర్మనీకి 11,23,574 టన్నులు, ఇటలీకి 3,11,480 టన్నులు జపోస్లావేకియాకు 2,61,001టన్నులు పోలెండుకు 1,74,768 టన్నులు, గ్రీసుకు 38,289 టన్నులు, రుమేనియాకు 46,900 టన్నులు, ఫ్రాన్సుకు 42 వేల టన్నులు, కెనడాకు 22 వేల టన్నులు, స్పెయిన్‌కు 10,200 టన్నులు, అమెరికాకు 550 టన్నులు మొత్తం 7055805 టన్నుల ముడి ఇనుము గోవారేవు గుండా ఎగుమతి అయినది.

అరేబియా సముద్రములో జపానీస్ పడవకు ప్రమాదం

బొంబాయి, ఫిబ్రవరి 8

అరేబియా మహా సముద్రములో చేపలుపడుతున్న జపానీస్ నౌకకు చిల్లిపడి ప్రమాదములో చిక్కుకున్నది. రేడియోసందేశం అందుకొని ఆ నౌకలోని సిబ్బందిని రక్షించే నిమిత్తము "నార్తుఅంబర్‌లాండ్" అనే బిటిషు నౌక హుటాహుటిన ఆ ప్రమాద స్థానానికి చేరింది. ప్రస్తుతం జపానీసు నౌక సముద్రములో మునిగి పోతూ వుందనీ ఎవరికీ ప్రాణనష్టం కలుగలేదని తెలుస్తున్నది.

ఇండియా-పాకిస్తాన్ మంత్రుల స్థాయి సమావేశం

పాక్ మంత్రిమండలిచే చర్చనీయాంశాల పరిశీలన

కరాచి, ఫిబ్రవరి 8

త్వరలో జరుగనున్న ఇండియా-పాకిస్తాన్ మంత్రుల సమావేశములో చర్చకువచ్చే అంశాలను పాకిస్తాన్ మంత్రివర్గంనిన్న పెసిడెంటు అయూబ్ ఖాన్ అధ్యక్షతన చర్చించింది.

పాకిస్తాన్ జాతీయశాసనసభ స్పీకర్ అబ్దుల్ జబ్బార్ ఖాన్ నిన్న భారత హైకమిషనర్ కేవల్ సింగ్‌నుకలసి పాకిస్తాన్ శాంతికొరకు కృషిచేయ నిర్ణయించుకొన్నదని ఆకలి వ్యాధులు దారిద్ర్య నివారణకు తనశక్తుల కేంద్రీకరించగలదని తెలిపారు. ఐతేఉభయ దేశాలమధ్య శాశ్వత స్నేహానికి జమ్మూ-కాశ్మీర్ సమస్య సంతృప్తికరముగా పరిష్కృతం కావాలన్నారు.

.....

కూరగాయల ఉత్పత్తి హెచ్చింపు

మహారాష్ట్ర ప్రభుత్వ పథకం

నాగపూర్, ఫిబ్రవరి 8

(యు-పి-యస్-) ప్రత్యేకముగా నాగపూర్, వాసిక్, పూనా, బొంబాయి నగరాలకు సరఫరా చేసేదుస్థితిలో ఎక్కువ కూరగాయల్ని, పండ్లను ఉత్పత్తి చేయటానికి అనువైన పథకాలను మహారాష్ట్ర ప్రభుత్వము కార్యాచరణలో పెట్టటానికి సంకల్పించింది.

ఈపథకాలను కేంద్రము ఆమోదించింది, వాటి యోగ్య వ్యయాన్నిభరించటానికి అంగీకరించింది.

ఈ పథకాన్ననుసరించి, కూరగాయలను పండ్లను ప్రభుత్వము కోరే ప్రమాణాలలో సరఫరా చేయటానికి గాను పై చెప్పిన నగరాలకు 50,100 మైళ్ళ పరిధిలో నివసించే వ్యవసాయదారులను ప్రభుత్వం ఎన్నుకుంటుంది. వీరికి మేలురకము ఎత్తుల్ని, ఎరువును, క్రిమిసంహారక ఔషధాల్ని ప్రత్యేకమైన తగ్గింపు ధరలకు చేయటం జరుగుతుంది. రైతులకు కావలసిన సాంకేతిక సహాయము ఉచితముగా ఇవ్వబడుతుంది.

ఈ పథకాలకు సంవత్సరానికి ఒక లక్షా అరవై ఆరు వేల నాలుగు వందల ఇరవై రూపాయలు వ్యయమౌతుంది.

×●

సైకిలు దొంగ యుక్తి

నగర పోలీసులు వెలికి దీసిన వింత కేసు

హైదరాబాద్, ఫిబ్రవరి 8

అమమానితుని అరెస్టువల్ల తామాశించిన దానికన్న అధిక సమాచారాన్ని పోలీసులు తీయగలిగారు.

నురుల్ హస్సన్ అనేవారిని పోలీసులు అరెస్టు చేశారు. కాని తొలుత వీనిని పోలీసులు సామాన్యునిగా భావించారు. నింతేసు ప్రశ్నించగా ఆశ్చర్యకరమైన సమాచారము వెలికి వచ్చింది.

ఇతనొక పెద్ద సైకిలు దొంగ. అందరు దొంగలవలె ఇతడు సైకిలును ఇంట్లో పెట్టుకోలేదు; అమ్మాయత్నించలేదు. వీధిలోని షాపులకు దొంగిలించిన సైకిలుతో వెళ్ళేవాడు. సరుకులు కొని "వర్సు మరచాను; ఇంటికెళ్ళి వైసలు ప్లాను; అంతవరకూ ఈ సైకిలును హామీగా మీవద్ద ఉంచుకొండి" అని చెప్పి, సరుకుతో వెళ్ళేవాడు. మరి ఆ షాపుకు తిరిగి వచ్చేవాడుకాడు. ఆ దొంగ సైకిలు బాధ్యత షాపు యజమానిమీద పడేది.

ఇప్పటికి నిందితుడు తానిలా అంటకట్టిన పదిసైకిళ్ళ సమాచారము పోలీసులకు చెప్పాడు.

ఇంకా దర్యాప్తు జరుగుతున్నది.

కమ్యూనిస్టు చైనా మేకతోలు కప్పుకున్న తోడేలు; ఆఫ్రికా దేశాల నాయకుల ఖండన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2

చైనా రాజకీయ ఆశయాలూ, ఆఫ్రికాలో వాటిని సాధించడానికి కమ్యూనిస్టు చైనా అనుసరిస్తున్న క్రూరమైన నాటు పద్ధతులూ, నిరాడంబరులయిన ఆఫ్రికన్‌లకు దిగ్భ్రాంతి కలిగించాయి.

మలావీ నాయకుడు డా॥ బండా, తన దేశప్రజలను హెచ్చరిస్తూ, "మనం తగిన జాగ్రత్తవహించకపోతే, పాము కప్పలను మింగినట్లు చైనా మనల్ని కబళించివేస్తుంది" అన్నారు.

నైజర్‌లోని మియామీ రేడియో యిటీవల ఒక ప్రసారంలో, "ఇతర దేశాల పౌరులకు సిద్ధాంతాల విషయంలోనూ, సైనికంగానూ శిక్షణయిచ్చి, ఆదేశాలలో విధ్వంసక చర్యలు జరపడానికే ఆ పౌరులకు ఆర్థిక సహాయం చేసే చైనావంటి దేశాలతో మనదేశం ఎట్టిసంబంధాలు నెల్కొల్పుకోజాలదు" అని పేర్కొన్నది.

ఐవరీ కోస్టుకు చెందిన శ్రీ హూపోసెట్ బోయిగ్నే అబిజాన్ రేడియో ప్రసంగిస్తూ, "ఇతర దేశాల నాయకులు తన సిద్ధాంతాలకు తలొగ్గకపోతే ఆదేశాలలో విప్లవం లేవదీయడం లేక నాయకులను హత్య చేయించడమే కమ్యూనిస్టుచైనా విధానం" అన్నారు.

ఆఫ్రికాలోని పత్రికలు కూడయిదే విధమైన అభిప్రాయాలను వెలిబుచ్చాయి. "చైనా ఆఫ్రికా దేశాల బద్ధశత్రువు" అని "వెస్టు ఆఫ్రికన్ పైలట్" పత్రిక 1965 నవంబరు 26 సంచికలో వ్రాసింది. "చైనా ప్రస్తుత దురాక్రమణ విధానం ప్రపంచ శాంతికి గొప్ప ప్రమాదం" అని సైరీరియాలోని దిన పత్రిక స్కెచ్ 1965 నవంబరు 29వ తేదీ సంచికలో వ్రాసింది.

"చైనా అనుసరిస్తున్న కమ్యూనిజం రాజకీయపు ఎత్తుగడ" అని లోగోలోని లావెరెటి టోగోవైస్ పత్రికలో ఒక లేఖ ప్రచురించబడింది.

'చైనావల్ల యికముందు ఎవరూ మోసపోరని, చైనా మేకతోలు కప్పుకున్న తోడేలు' అని అందరికీ తెలుసునని సైరోలీలోని డెయిలీనేషన్ పత్రిక ఒక లేఖను ప్రచురించింది.

—

ఆంధ్రప్రదేశ్ శాసన మండలి

హైదరాబాద్, ఫిబ్రవరి 8

1965 డిసెంబరు 8వ వాయిదా పడిన శాసనమండలి తిరిగి 1966 ఫిబ్రవరి 21 మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్ రోడ్‌లోని శాసనమండలి హాలులో సమావేశమవుతుంది.

నవానగర్ జాంసాహెబ్ మృతి

జామనగరు, ఫిబ్రవరి 8

నవానగరు జాంసాహెబు శ్రీ దిగ్విజయసింగ్‌జీ రంజిత్‌సింహ్‌జీ నేటి ఉదయం మరణించారు. వీరుకొద్దికాలముగా అస్వస్థులుగా ఉన్నారు.

చనిపోయేవాటికి వీరి వయస్సు 70 సంవత్సరాలు.

సౌరాష్ట్ర బొంబాయి రాష్ట్రంలో లీనం చేయబడేవరకూ వీరు రాజప్రముఖుగావున్నారు. వీరు సర్దార్ వల్లభాయి పటేల్‌కు సన్నిహితులు.

భారతప్రతినిధిగా ఐక్యరాజ్యసమితి సమావేశాలలో పాల్గొన్నారు.

వీరి మరణానికి సంతాపంతెలుపుతూ గుజరాత్ ముఖ్యమంత్రి ప్రకటనచేశారు.

లెవీ ధాన్యాన్ని కొనిపోయే అధికారుల అడ్డగింపు

జగదల్పూరు (బస్తరు), ఫిబ్రవరి 8

ధాన్యపు లెవీలు వసూలు చేయటంలో యిన అధికారులను అడ్డగించిన వారిపై పోలీసు లాఠీచార్జి చేసి, బాష్పవాయు ప్రయోగం చేశారు.

ఈ సంఘటన ఇచ్చటికి 20 మైళ్ళ దూరంలోఉన్న కేసర్‌పాలులో జరిగింది.

సంఘటనలో కొందరికి గాయాలు తగిలాయి, 14 మందిని అరెస్టుచేశారు.

లెవీగా వసూలుచేసిన ధాన్యాన్ని కొనిపో ప్రయత్నించిన అధికారులను 6 వేల మంది గ్రామస్థులు అటకాయించారు. విజ్ఞప్తి వల్ల లాభం లేకపోవటముచేత పోలీసులు లాఠీచార్జి, బాష్పవాయు ప్రయోగానికి పూనుకొనక తప్పలేదు.

దొంగ రేషన్ కార్డులను పట్టుకొనుటకు "ఉద్యమం"

అహమదాబాదు, ఫిబ్రవరి 8

నగర జనాభాలో సుమారు 3.50 లక్షల మంది ప్రజలు చౌకధరల దుకాణాలలో తిండి గింజలు కొనలేక, ప్రజలు స్వచ్ఛందముగా తిండి గింజలు కొనకుండా చేయాలనీ దొంగ రేషన్ కార్డులను పట్టుకోవాలని సివిల్ సప్లయిస్ శాఖవారు "ఉద్యమం" కొనసాగిస్తున్నారు.

ఈ విధంగాచేస్తే నెలకు 1400 టన్నుల ఆహార ధాన్యాలను పొదుపు చేయవచ్చుట!

ఇంతవరకూ అధికారులు 26

గ్రామాలలో రిపబ్లిక్ దినోత్సవాలు

భువనగిరి

భారత రిపబ్లిక్ దినోత్సవాన్ని భువనగిరి ప్రజలు మహోత్సాహంతో జరుపుకున్నారు- డిప్యూటీ కలెక్టర్ శ్రీ నర్సింహారావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు- ఆ సందర్భంలోవారు ప్రశస్తమైన ప్రసంగంచేశారు.

కొత్త మొలగర

ఇక్కడ ఉదయం పాఠశాల ఆవరణలో పోలీసువేటు శ్రీ టి. సూగప్ప పతాకావిష్కరణ జరిపారు- వారు సాయంత్రం 150మంది పేదలకు అన్నదానం కూడా చేశారు.

మైల్వార్

స్థానిక చేనేత సహకార సంఘ కార్యాలయంలో అధ్యక్షుడు శ్రీ చిలువేరి మాణిక్‌రావు పతాక వందనము చేశారు- సాయంకాలం ఇక్కడి పాఠశాల ఆవరణలో బహిరంగసభ జరిగినది- డిప్యూటీ సర్పంచ్ శ్రీ పి. అనంతరావు, ఉపాధ్యాయులు శ్రీ ప్రసాద్ ఉపన్యసించారు.

మల్లాపూర్

కాందూరు స్థానిక కేంద్ర పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. చంద్రప్ప పతాక వందనము చేశారు. ఆనాటి రాత్రి స్థానిక కార్మికులు "చంద్రశేఖరు" భాగవతమును ప్రదర్శించారు.

పోతంగల్ కలాన్

ఈ గ్రామములోని వివిధ స్థలాలలో రిపబ్లిక్ దినోత్సవ సందర్భములో జండావందనము జరిగింది. సర్పంచ్ శ్రీ అంబాగౌడ్ నూతనంగా నిర్మించబడిన మంచినీటి బావికి ప్రారంభోత్సవము చేశారు.

రెడ్డిపేట

పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు శ్రీ లక్ష్మీనర్సయ్య పతాక వందనముచేసి మన ప్రజాస్వామ్యము గురించి ఉపన్యసించారు. తరువాత విద్యార్థులకు వక్తృత్వ పోటీజరిగినది. సాయంత్రము సాంస్కృతిక కార్యక్రమాలుకూడా జరిగినవి.

సిద్దిపేట

ఇక్కడ హయ్యర్ సెకండరీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీ సి. రామచందర్ జండావందనంచేశారు ఆనాటి సాయంత్రం బేసిక్ విద్యార్థులు బుర్రకథ చెప్పారు-

నోముల

నోముల గ్రామంలో గణతంత్రదినోత్సవం వైభవోపేతంగా జరిగినది- ప్రధానోపాధ్యాయులు శ్రీ అప్పారావు పతాకారోహణము జరిపారు- శ్రీ యన్- నర్సింహ్మారెడ్డి వందమంది విద్యార్థులకు వస్త్రదానం చేశారు-

బోరంచ

గ్రామ పాఠశాలలో సర్పంచ్ శ్రీ సంగారెడ్డి అధ్యక్షతన రిపబ్లిక్ దినోత్సవం జరిగినది. ప్రధానోపాధ్యాయులు శ్రీ బదియుద్దీన్ జండాను ఆవిష్కరించిరి.

కళ్యాణి

ఇక్కడి ది ఇండియన్ యూత్ క్లబ్ ఆవరణలో ప్రెసిడెంట్ శ్రీ జి- రాంచందర్ పతాక వందనం చేశారు- సర్పంచ్ శ్రీ ఆవారి కిష్టయ్య విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు-

పడ్యాల

పంచాయత్‌సమితిలో సర్పంచ్ శ్రీ యన్. భీమారెడ్డి, పాఠశాలలో ప్ర. ఉ శ్రీ గంగారాం పతాకవందనం కావించారు. ఆనాటి సాయంత్రం జరిగిన బ్యాడ్‌మింటన్ పోటీలోని విజేతలకు కాసుకులను శ్రీ పి. నర్సారెడ్డి బహుమతులు ఇచ్చారు.

పాలమొలగర

ఇక్కడి పాఠశాలభవనంపై విద్యాకమిటి అధ్యక్షులు శ్రీ ఎ మూర్తారెడ్డి పతాకాన్ని ఎగురవేశారు. వివిధ స్థానాల్లో ఆయా కార్యాలయాల ప్రముఖులుకూడా రిపబ్లిక్ దినోత్సవము ఘనముగా జరిపారు.

తడపాకుల్

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పోలీసువేటు శ్రీ గంగారెడ్డి అధ్యక్షతన ప్ర. ఉ శ్రీ నర్సాగౌడు పతాక వందనం చేశారు. మధ్యాహ్నం విద్యార్థులకు అటలపోటీలు జరిపారు.

హస్మత్ పేట

సర్పంచ్ శ్రీ టి. లక్ష్మీనారాయణ పతాకవందనం చేయగా ప్ర. ఉ శ్రీ యన్. వెంకటరమణ దేశపరిస్థితుల గురించి ఉపన్యసించారు.

ధరూర్

విద్యాసమితిఅధ్యక్షులు శ్రీ వీరభద్రప్ప పతాకావిష్కరణ జరిపారు. శ్రీ ఉస్మాన్‌గనీ ఉపన్యసించారు.

నెల్లూరు

రిపబ్లిక్ దినోత్సవ సందర్భములో స్థానిక ప్రకాశ భవనమందు కుష్ఠు ప్రేమసంఘం, సోషల్ సర్వీసు సిండికేట్ వారు గుడ్డి, వికలాంగులకు పండ్లు పంచిపెట్టారు.

నల్లగొండ

జిల్లాకలెక్టర్ శ్రీ వై. నారాయణమూర్తి పోలీసు గ్రౌండులో పతాకవందనం చేశారు. స్థానిక నాయకులు శ్రీయుతులు గోపాల్, గోపాల రెడ్డి, శంకరరావు తదితరు ప్రముఖులు పాల్గొన్నారు.

నాయినంపల్లి

తాలూకాసమితి పాఠశాలలో ప్ర. ఉ. శ్రీ పి. లక్ష్మయ్య పతాకావిష్కరణము చేశారు. శ్రీ ఎం. బసవరాజు శ్రీ కె. రాజమల్లయ్య ప్రసంగించారు.

రాపోల్

కేంద్ర ప్రాథమిక పాఠశాలలో శ్రీ వెంకటదాసరాజు పతాకారోహణము చేశారు శ్రీ రామారావు, శ్రీ మల్లయ్య, శ్రీ నారాయణరాజు, శ్రీ షేక్ దావూద్ ప్రసంగించారు.

కేశవగిరి

స్థానిక కె-వై-యం-ఎ-ఆవరణలో శ్రీ బూర్గుల రాములుగుప్త జండావందనము చేశారు. శ్రీ నర్సింగ్ జాన్ సింగ్, శ్రీ సయ్యద్ పా అజ్గర్ హుస్సేన్ ప్రసంగించారు.

సీతారాంబాగు

రిపబ్లిక్ దినోత్సవ సందర్భములో శ్రీ వినాస కళానిలయము సాంస్కృతిక కార్యక్రమాలను జరిపారు శ్రీ సముద్రాల శ్రీనివాసాచార్యులుఅధ్యక్షత వహించారు శ్రీ ఎ- వి రాఘవాచార్యులు, శ్రీ డి-నర్సయ్య ప్రసంగించారు.

హైదరాబాదు నగరంలో

ముచికుందానగర్ ప్రాథమిక పాఠశాలలో అడ్డిక్ మెట్ దళిత జాతీయ సంఘములో, పాలిజడ వెంకటరావు మెమోరియల్ స్కూల్‌లో, సైదాబాద్ ప్రభుత్వ ప్రాథమికపాఠశాలలో, అసిఫ్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో, సుల్తాన్ బజార్ జవాహర్ బాలల సంఘంలో, వై-యం-సి-ఎ- వక్తృత్వ కళాసమితిలో, చిక్కడపల్లిలో, మలక పేట మదరసే ఆజీజా ఉన్నత పాఠశాలలో, మెట్టుగడ్డ ముదిరాజ సంఘంలో అతి ఉత్సాహముగా జరిగాయి.

.....

నత్తి నయంచేసే పద్ధతులు

నత్తి మొదలయిన లోపాలు ఆపిల్లలకూ, వారి ఆప్తబంధువులకూ చాలా బాధాకరమైనవిగా వుంటాయి. ఆ పిల్లల మన స్తత్వం మీద, వారు ఎన్నుకునే వృత్తిమీద, వారికుటుంబ జీవితం మీద ఈలోపాలు ప్రభావం వుంటుంది. అందుచేత చిన్నతనంలోనే పిల్లలలో ఈ లోపాన్ని సరిచేయడము అనేది చాలా ముఖ్యం.

ప్రత్యేక శాస్త్రం

నత్తిని బాగుచేయడమనేది ఒక ప్రత్యేక శాస్త్రం. దానిని లోగోపెడిక్స్ అంటారు. ప్రాథమికపాఠశాల ఉపాధ్యాయులు ఆ శాస్త్రాన్ని బాగా తెలుసుకోవాలి. ఉపాధ్యాయులను తర్ఫీదుచేసే సోవియట్ కాలేజీలు యీ శాస్త్రంపట్ల యెక్కువ శ్రద్ధను వహిస్తున్నాయి.

ఉదాహరణకు లాత్వియన్ పట్టణమైన రీవజాలోవున్న లోగో పెడిక్ శాస్త్ర సంస్థను చూడవచ్చు. ఈ సంస్థలోని ప్రాథమిక పాఠశాలా విభాగములో పిల్లల నత్తిని బాగుచేసే శాస్త్రానికి కొన్ని గంటలు ప్రత్యేకించబడతాయి. ఆసంస్థలో తర్ఫీదుపొందే భవిష్య ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సిద్ధాంత రీత్యాను, ఆచరణద్వారానూ యీ లోగోపెడిక్స్ శాస్త్రాన్ని బాగా నేర్చుకోవాలి. శబ్దోచ్చారణనుగురించీ ఆ దులో వచ్చే లోపాలను సరిదిద్దేపద్ధతులను గురించీ కూడ వారు నేర్చుకోవాలి. పాఠాలు చదివేటప్పుడూ ఇతర శాస్త్రాలనూకూడా యీనత్తిని నయము చేసే పద్ధతులను వారు తెలుసుకోవాలి

సహాయక ఉపకరణాలు

అందుకోసం ఆసంస్థలో ఒక ప్రత్యేక లేబరేటరీ వుంది. అందులో అద్దాలు, టేపు రికార్డులు మొదలయిన ఉపకరణములున్నాయి అద్దాలముందు నిలబడి ఏమాటను పలికేటప్పుడు పెదవుల కదలిక ఎలా వుంటుందో నేర్చుకుంటారు. అదే విధంగా టేప్ రికార్డుల సహాయముతో మాటల శబ్దాలను గురించి వారు తెలుసుకుంటారు. అంతేగాక విద్యార్థుల మాతృభాషలలోనూ విదేశీ భాషలలోనూ శబ్దోచ్చారణను గురించి వారికి బోధింపబడుతుంది. వక్తృత్వ పోటీలకు కూడా వారు తయారు అవుతారు. శబ్దాన్ని బట్టి మాటల ఉచ్చారణ ప్రమాణాలలోవున్న వచిన్న లోపాన్ని అయినా కనిపెట్టగలిగేటట్లుగా యీ భవిష్య ఉపాధ్యాయులను తర్ఫీదు చేయడమనేది చాలా ముఖ్యం.

ఇక్కడ నేర్చుకునే విషయాలఆధారముగా, యీ ఉపాధ్యాయులు నత్తి మొదలయిన లోపాలుగల పిల్లల మనస్తత్వాలను మార్చడములోనూ, వారి లోపాలను సరిచేయడములోనూ తమకు బోధింపబడే విషయాల ప్రభావము యెంతవుందో ప్రతి సంవత్సరం ఒక పరీక్షా పత్రానికి సమాధానము రాయవలసి వుంటుంది.

ఒక లోగోపెడిక్ శాస్త్రజ్ఞుల బృందం కూడా ఈ సంస్థలోవుండి యెక్కువ ఆసక్తిగల ఉపాధ్యాయులు వారివద్ద శరీర నిర్మాణ శాస్త్రాన్ని గురించి, శరీరంలోని స్వరపేటిక నిర్మాణాన్ని గురించి, నరాలను గురించి, తెలుసుకుంటూ వుంటారు

గత కొలది సంవత్సరాలలోనూ యీ సంస్థలో పట్టభద్రులైన వారిలో 40 మంది లోగోపెడిక్సు శాస్త్రంలో ప్రత్యేక డిప్లొమాలను పొందారు. లాత్వియా రిపబ్లికులోనూ ఇతర సోవియట్ రిపబ్లికులలోనూ వారిప్పుడు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు.

రేషన్ దుకాణాల సంఖ్యను పెంచాలని శ్రీ మర్దూం సూచన

హైదరాబాద్, ఫిబ్ర 8

నగరంలో రేషన్ కార్డుల సంఖ్యకు తగినన్ని రేషన్ దుకాణములు ఏర్పరచలేదని నగర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ మర్దూం మండలి సభ్యులు మక్దూం మోహియొద్దీన్ ఒక ప్రకటన చేశారు. దుకాణదారులతో ఇప్పటికే తగినన్ని కార్డులను రిజిస్టరు చేసుకొన్నామని చెబుతూ కొత్తవారి కార్డులను రిజిస్టరు చేసుకొనుటలేదని అందుచేత తగినన్ని షాపులను తెరవాలని వీరు ప్రభుత్వానికి సూచించారు.

పప్పులు, మానెలు, కిరసనాయిలు కూడా 1964వ సంవత్సరపు ధరలకు రేషన్ దుకాణముల ద్వారా అందజేయాలని కూడా వీరు తమ ప్రకటనలో కోరారు.

చాలామందికి ఇంకా రేషన్ కార్డులు అందలేదని కూడా వీరు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

అమెరికా - వియత్నాం విధానాలకు నిరసన

న్యూయార్కు, ఫిబ్ర 8

అమెరికా అనుసరిస్తున్న వియత్నాం విధానాలకు నిరసనగా నగరంలో వెయ్యి మంది ప్రదర్శనల జరిపారు

అమ్స్టర్ డాంలోని అమెరికా వాణిజ్య కార్యాలయంముందు రెండు వందల మంది యువకులు ప్రదర్శము చేయబోగా వారిని పోలీసులు తరిమివేశారు ఈ ప్రదర్శనలు "యాంకీ లారా వెళ్ళిపోండి", "వియత్నాంలో యుద్ధాన్ని ఆపండి" అని నినాదాలు చేశారు

....

కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ - హైదరాబాదు

ఫోన్ నెంబరు 42262

హైదరాబాదు, ఫిబ్ర 8

మిరపకాయలు	180-00	280-00
ఉల్లిగడ్డ	12-00	23-00
చింతపండు	90-00	200-00
నువ్వులు	160-00	190-00
కుసుమలు	95-00	100-00
ఆముదాలు	100-00	105-00
వేరుశనగపప్పు	188-00	190-00
ధనియాలు	200-00	240-00
ఎల్లిపాయలు	35-00	60-00
పసుపుగోల	90-00	130-00
పసుపుకాడి	85-00	100-00
ఉలవలు	62-00	64-00
బెల్లము	38-00	8-00
తయిదలు	69-00	70-00
కందులు పె॥	80-00	8-00
కందులు చి॥	68-00	72-00
పెసళ్ళు	88-00	90-00
మినుములు	78-00	82 00
శనగలు	1.2-00	113-00
పత్తిగింజలు	64-00	65-00
మినప పప్పు	100-00	104-00
పెసర పప్పు	118-00	120-00
కందిపప్పు పె॥	108-00	110-00
కందిపప్పు చి॥	95-00	99 00
శనగపప్పు	75-00	85-00

పెండ్లికన్న ముందు - పెండ్లి తరువాత

45 సం॥ రముల అనుభవముగల భారతదేశములోనే గాక ఇతర దేశాలలో పేరుగాంచిన డా॥ చౌహాన్ (గవర్నమెంటు రిజిస్టర్డు) మగవాండ్లుగాని ఆడవాండ్లు గాని గుప్తరోగముగలవారు మొదటిసారిమే వచ్చి డాక్టరుగారిని సంప్రదించి మొదటిసారిమే వచ్చి సరికొత్త యౌవనము పొందండి. డాక్టరుగారు లక్షలరోగులకు బాగుచేసినవారు.

ఒకవేళ చిన్నతనములో చెడుపనులవల్లనైన, మరియు పెద్ద వయస్సులో బలహీనతవల్లనైన, మరియు ఏవిధములవల్లనైన బలహీనము తగ్గినయెడల మీరు భయపడకూడదు. డాక్టరువద్దకు వచ్చి మీ జీవితము ఎప్పటికి సుఖముగా మించుకోగలరు.

ముఖ్యవిషయము :- ప్రతిఒక్క బలహీనత, జ్ఞాపకశక్తి లేదా! మీరు తీన్న అన్నము శరీరానికి పట్టక బలహీనత ఉన్నయెడల, మూత్రము యొక్క తీరొగమైన, పైల్స్, దమ్ము ఏవిధమైన మీకు సంతోషములేకుండ బాగుగా చేయబడును. నరముల బలహీనత విజిలిమిషన్‌లతో చేయబడును ఒకే రోజు బాగుగా చేయబడును.

సంప్రదింపు సమయము :- ఉ॥ గం. 8-00 నుండి 1-00 వరకు
సా॥ 4-00 గం. నుండి 9-00 వరకు

మేనేజర్: కుల్దీప్ మెడికల్ హాల్
(1947 స్థాపితము)
మొకరంజాహిరోడ్ పాత అమెరికన్ లైబ్రరీయెదుట, హైదరాబాద్

స్వస్తిక్



పెర్‌ఫ్యూమ్‌డ్ కాస్టర్ ఆయిల్
ఎంత బిరుసైన జుట్టునైనా
స్వాధీనపరుచును
రోజంతా దువ్వుకొన్న జుట్టును
చెదరకుండా వుంచును

మెత్తని, మృదువైన జుట్టు ....
నిగనిగలాడే, అందమైన జుట్టు ....
ఆరోగ్యమైన, సువాసనగల జుట్టు—
రోజంతా స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్‌డ్ కాస్టర్ ఆయిల్ వలన, చెదరకుండా వుండును.

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి

8వ సంయుక్త వారం

కమల్ రాజేశ్వర్
హైదరాబాద్ నిజాం॥ దాబాద్
అటలు 2-30, 6-00, 9-30
మరియు శ్రీనివాస్ -వరంగల్
ఆంధ్రప్రదేశ్ సోల్ డిస్ట్రిబ్యూటర్స్
అనిల్ ప్రకాస్ ఎంటర్ ప్రైసెస్
-విడుదల నవయుగ

17వ సంయుక్త వారం

మహోజ్వల గాథా చిత్రం
ఎన్. ఎన్. సిప్పీ వారి:
గుమ్నామ్
(ఈస్ట్‌మన్ కలర్)
(వయోజనులకు మాత్రమే)

దర్శకత్వం: సంగీతం:
రాజానవాతే శంకర్ జైకిషన్
నౌరంగ్- హైదరాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30
ప్రకాస్ అమర్ చాయా
గుల్బర్గా జాల్నా
శారద-నాందేడ్
విజయ రిలీజ్

కాశ్మీర్ దుస్తులపై 10 శాతం
అన్ని నూలు వస్త్రములపై కేంద్ర ప్రభుత్వ తగ్గింపుగలదు
ఇండియా అంతటానుండి సేకరించబడి మీ ఎంపికకు తగిన దుస్తులుగలవు.



దర్శించండి:
హ్యాండ్‌లూమ్ హౌస్
స్టాల్స్ ఎ 82 నుండి 85 వరకు
అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం
గాంధీగేట్, హైదరాబాద్

మధురగీతాలకు, కనువిందైన నృత్యాలకు, అపరాధ పరిశోధనా వైచిత్రాలకూ ఆనందిస్తూ విశ్రాంతి చెందుతూ అన్ని తరగతుల్లో కిక్కిరిసిన ప్రేక్షకులంతా అంటున్న దొక్కటే మాట....."అత్యద్భుతం"!

నిర్మాత: సంగీతం:
వై. వి రావు కోదండపాణి
తా: శోభనబాబు, గుమ్మడి, పద్మనాభం, అల్లు రామలింగయ్య, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రామకృష్ణ, పేకేటి, కె వి. ఎస్. శర్మ, రాజశ్రీ, గీతాంజలి, వాణిశ్రీ.

అశోక్ అలంకార్ మార్కండేయ
హైదరాబాద్ నిజాం॥ దాబాద్ వరంగల్
నేటినుండి 6 ఆదివారం వరకు ప్రతిరోజు 4 ఆటలు:
ఉ॥ 11-00, 2-30, 6-00, 9-30
-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

3వ మహత్తర వారం
ఇంగ్లీషు భాషా జ్ఞానం అవసరం లేదు.....మీ పిల్లలతోచూచి ఆనందించండి
సాహసకృత్యములతో నిండిన చిత్రం
ది డ్రమ్స్ ఆఫ్ డెస్టినీ
(ఈస్ట్‌మన్ కలర్)
లిబర్టీ- (బషీర్‌బాగ్, హైదరాబాద్)
రోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30
వైజామ్, ఆంధ్రాలోని థియేటర్ల బుకింగ్‌కు సంప్రదించండి:
శ్రీ బాలాజీ పిక్చర్స్, 5-రాష్ట్రపతిరోడ్, నిజాం॥ దాబాద్.

4వ సంయుక్త వారం
ఆధునాతన నృత్యాలు సాహస కృత్యాలుగల చిత్రం.
సువర్ణా ఫిలిమ్స్:
ఆటబొమ్మలు
(తెలుగు)
తా: ఎస్. వి. రంగారావు, శాంతారావు, రమణారెడ్డి, సత్యనారాయణ, రాజబాబు, ఎల్. విజయలక్ష్మి, గీతాంజలి, జి. వరలక్ష్మి.

దర్శకత్వం: సంగీతం:
జి. విశ్వనాథం కోదండపాణి
దీపక్ * నటరాజ్
హైదరాబాద్ నిజాంద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 3-00, 6-15, 9-30
మరియు రాజరాజేశ్వరి - వరంగల్

-ఎస్. ఎస్. ఎ.పి. రిలీజ్

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం

హైదరాబాద్

ఫలములు, కూరలు, పంటల ప్రదర్శనం

వ్యవసాయ పంటలు (సంస్థలు)

వరి. రాజేంద్రనగర్ హెడ్ ఆఫ్ అగ్రికల్చర్ రీసర్చ్ ఇన్స్టిట్యూట్ కన్సోలేషన్ బహుమతి, గోధుమ 1, 2 బహుమతులు, జొన్న: 1 2 బహుమతులు. కందులు: కన్సోలేషన్ బహుమతి.

వ్యవసాయ పంటలు (వ్యవసాయదార్లు)

గోధుమ: శ్రీ వారాణాసిస్వామి మాసాల్ట్వాంక్ మొదటి బహుమతి. శ్రీ రషీద్ అహమద్, ఫినల్ బండ, రెండవ బహుమతి. జొన్న: శ్రీ కె. ఆర్. శివారెడ్డి, కొంపల్లి గ్రామం, మొదటి బహుమతి. శ్రీ వలీ అహమద్ ఫినల్ బండ, కన్సోలేషన్. శెరకు: సి.ఎమ్.ఇ స్కూల్ సికింద్రాబాద్ మొదటి బహుమతి. శ్రీ ఐ. నరహరిరావు జీడిమెట్ల రెండవ బహుమతి. కందులు: శ్రీ మనోహర్ పటేల్ మన్సూరాబాద్ కన్సోలేషన్. శనగలు: రాజేంద్రనగర్ హెడ్ ఆఫ్ అగ్రికల్చర్ రీసర్చ్ ఇన్స్టిట్యూట్ మొదటి బహుమతి. మొక్కజొన్న: శ్రీ కె. ఆర్. కృష్ణారెడ్డి మొదటి బహుమతి. శ్రీ కె రామిరెడ్డి అల్వాల్ గ్రామం రెండవ బహుమతి.

కూరలు (గ్రామలచే పెంచబడినవి)

క్యాబేజి: శ్రీ సైలాల్ నాయుడు, రాజేంద్రనగర్ మొదటి బహుమతి. కాలిఫ్లవర్: వై. హనుమంతరెడ్డి అల్వాల్ మొదటిబహుమతి. శ్రీ వి. సైలాల్ నాయుడు రెండవబహుమతి. ఛాన్ బాల్: శ్రీ సయ్యద్ షాబత్ పిపీమ్ మల్లేపల్లి మొదటి బహుమతి. కె. ఆర్. శివారెడ్డి కొంపల్లి రెండవ బహుమతి. బీట్ రూట్. జి. వి. చౌదరి సోమాజిగూడ మొదటి బహుమతి. డాక్టర్ కొమరయ్య ఉప్పల్ రోడ్ రెండవ బహుమతి.

రాడిష్: శ్రీ దిలీప్ సింగ్ ఇ.ఎం.ఇ. స్కూల్ సికింద్రాబాద్ మొదటి బహుమతి, క్యాప్టన్ ఎ. ఎస్. గుప్త, ఇ. ఎమ్ ఇ. స్కూల్, రెండవబహుమతి. క్యారట్: ఎమ్. సీతారెడ్డి బొల్లారం మొదటి బహుమతి, డా॥ కొమరయ్య ఉప్పల్ రెండవ బహుమతి శ్రీ వి సైలాల్ నాయుడు కన్సోలేషన్. వంకాయలు: వి. ఆర్. శామేశ్వర్ మలకపేట మొదటి బహుమతి వై. నారాయణమూర్తి, కాచిగూడెం మొదటి బహుమతి. శ్రీ జి. వీరమల్లారెడ్డి బొల్లారం. రెండవ బహుమతి. శ్రీ కె.ఎల్లయ్య కొంపల్లి మొదటి బహుమతి. సిస్: కె. కృష్ణారెడ్డి కొంపల్లి మొదటి బహుమతి. వి. మల్లారెడ్డి బాకారం రెండవ బహుమతి. మిరపకాయలు: శ్రీ కె కృష్ణారెడ్డి కొంపల్లి మొదటి బహుమతి. శ్రీ వి. మల్లారెడ్డి బాకారం. రెండవ బహుమతి. ఎర్రమిర్చి: కె. సీతారాం సింగ్, సుల్తాన్ బజార్ మొదటి బహుమతి, కుమారిమాసూమాఖ్ యాకూత్ పుర. రెండవబహుమతి; దోసకాయలు కె. సీతారామ్సింగ్ సుల్తాన్ బజార్, మొదటి బహుమతి, జి. నర్సింలు గౌడ్ చేవెళ్ళ కన్సోలేషన్.

గోండ: శ్రీ వి. మల్లారెడ్డి బాకారం మొ॥ బహుమతి శ్రీ కె. సీతారామ్సింగ్ సుల్తాన్ బజార్ రెండవ బహుమతి సెమ్: శ్రీ కె. సీతారామ్ సింగ్ మొదటి బహుమతి. శ్రీ కె. మదర్శక్ రెడ్డి కొంపల్లి మొ॥ బహుమతి.

ఇతర చిక్కుళ్ళు: వెంకటనర్సయ్య మల్కాపూర్ మొ॥ బహుమతి ఎమ్. సుందర్ జీడిమట్ల రెండవ బహుమతి. బిమాచిక్కుడు వి. మల్లారెడ్డి బాకారం మొదటి బహుమతి. టమాట: కె. మోహన్ రెడ్డి బాలాపూర్ మొ॥ బహుమతి దిలీప్ సింగ్ రెండవ బహుమతి. ఆలుగడ్డ: జి. బాగారెడ్డి బొల్లారం మొ॥ బహుమతి. జి. వీరమల్లారెడ్డి రెండవ బహుమతి శ్రీ మీర్ సాలార్ సుల్తాన్ కన్సోలేషన్. గుమ్మడి: సాంబశివరావు గన్నవరం మొ॥ బహుమతి వై. శివరామప్రసాద్, విజయవాడ రెండవ బహుమతి. బటాడి: వి. మల్లారెడ్డి బాకారం మొ॥ బహుమతి. వి. సైలాల్ నాయుడు రెండవ బహుమతి. పెండలం: కొడా కృష్ణారావు గన్నవరం కన్సోలేషన్.

కూరలు (సంస్థలు)

క్యాబేజి: జిల్లా జైల్ సూపరెంటెండెంట్ నిజామాబాద్ మొ॥ బహుమతి. రాజేంద్రనగర్ అగ్రికల్చర్ రీసర్చ్ ఇన్స్టిట్యూట్ రెండవ బహుమతి. కాలిఫ్లవర్: ఇ. ఎమ్. ఇ. స్కూల్ తిరుమల్‌గిరి కన్సోలేషన్. నీల్‌ఖోల్: ఎస్. ఎస్. పి. స్కూల్ భోనగిరి మొ॥ బహుమతి జిల్లా జైల్ సూపరెంటెండెంట్ సికింద్రాబాద్ రెండవ బహుమతి. బీట్ రూట్ జిల్లా జైల్ సూపరెంటెండెంట్ నిజామాబాద్ మొ॥ బహుమతి. ఎస్. ఎస్. పి. స్కూల్ భువనగిరి రెండవబహుమతి టర్నిప్ జిల్లా జైల్ సూపరెంటెండెంట్ నిజామాబాద్ మొ॥ బహుమతి సెంట్రల్ ప్రిజన్ సూపరెంటెండెంట్ హైదరాబాద్ రెండవ బహుమతి సరోజినీ ఆస్పత్రి సూపరెంటెండెంట్ హైదరాబాద్ రెండవ బహుమతి. ప్రివెంటివ్ మెడిసిన్ డైరెక్టర్ మొదటి బహుమతి. ముల్లంగి: జిల్లా జైల్ సూపరెంటెండెంట్ సికింద్రాబాద్ మొదటి బహుమతి. సెంట్రల్ ప్రిజన్ సూపరెంటెండెంట్, హైదరాబాద్ రెండవ బహుమతి. క్యారెట్: ఇ. ఎస్. పి స్కూల్ భువనగిరి మొదటి బహుమతి. మిరియాలు: అనిస్టెంట్ హార్టికల్చర్ సంగారెడ్డి, మొదటి బహుమతి టమాటో: అనిస్టెంట్ హార్టికల్చర్ సంగారెడ్డి మొ॥ బహుమతి వంగ: సెంట్రల్ ప్రిజన్ సూపరెంటెండెంట్ హైదరాబాద్ మొదటి బహుమతి. జిల్లా జైల్ సూపరెంటెండెంట్ నిజామాబాద్ కన్సోలేషన్, ఎస్ ఎస్. పి. స్కూల్ భువనగిరి రెండవ బహుమతి రెండ; ఎస్. ఎస్ పి స్కూల్ భువనగిరి మొదటి బహుమతి. వరంగల్ జిల్లా పరిషత్ ఆఫీసు రెండవ బహుమతి. బటాడి: ప్రివెంటివ్ మెడిసిన్ డైరెక్టర్ రెండవ బహుమతి. చిక్కుడు: జిల్లా జైల్ సూపరెంటెండెంట్ నిజామాబాద్ మొదటి బహుమతి బిట్టర్‌గోర్డు: సెంట్రల్ ప్రిజన్ సూపరెంటెండెంట్ మొదటి బహుమతి అకుకూరల సేకరణ: జిల్లా జైల్ సూపరెంటెండెంట్ నిజామాబాద్ మొదటి బహుమతి.

వ్యాపారస్తులు సంస్థలచే పెంచబడిన కూరలు

క్యాబేజి: వ్యాపారస్తులు కె. సీతారామ్ సింగ్ సుల్తాన్ బజార్ మొదటి బహుమతి. శ్రీ జి. నర్సింలుగౌడ్ చేవెళ్ళ రెండవ బహుమతి.

సంస్థలు

రాజేంద్రనగర్ అగ్రికల్చరల్ రీసర్చ్ ఇన్స్టిట్యూట్ మొదటి బహుమతి, ఇ. ఎమ్. ఇ స్కూల్ తిర్మల్‌గిరి, రెండవ బహుమతి.

ఫలములు (పబ్లిక్)

కమలాలు: కాలయ్య జాంబాగ్ మొదటి బహుమతి పోచయ్య కూకట్‌పల్లి రెండవ బహుమతి ఇతరఫలములు కాలయ్య జాంబాగ్ మొదటిబహుమతి లక్ష్మీచంద్ నిజామాబాద్ జిల్లా సుభేదార్ నగర్ మొ. బహుమతి నిమ్మలు, నారింజలు కె. సీతారామ్‌సింగ్ మొ. బహుమతి. మసూద్ అలీఖాన్ రెండవ బహుమతి జామ: ఎస్. పోచయ్య మొదటి బహుమతి. మీర్ సాలార్ సుల్తాన్ రెండవ బహుమతి. సపోటా: కుమారి శోభారాణి, సికింద్రాబాద్ మొదటి బహుమతి లక్ష్మీనగర్ సుభేదార్ నగర్ రెండవ బహుమతి. బొప్పాయి: ఎస్. అంజయ్య సరూర్ నగర్ మొ. బహుమతి. ఎస్. రాము లమ్మ మల్లేపూర్ బాగ్ రెండవ బహుమతి. డి ఎస్. ధుమల్, ఆగాపుర ప్రత్యేక బహుమతి. అరటి: వి కృష్ణారావు తణుకు మొదటి బహుమతి. కె. బాలకృష్ణారావు రాజోలు రెండవ బహుమతి వి. విశ్వేశ్వరరావు విజయవాడ ప్రత్యేక కొబ్బరి: హైదరాబాద్ శానిటోరియం రామంతాపూర్ మొదటి బహుమతి. డా. శాక్‌డే, రామంతాపూర్ రెండవ బహుమతి. దానిమ్మ: అనాబ్ షాహి: పి. రామ్ చందరావు సికింద్రాబాద్ మొదటి బహుమతి. శ్రీమతి సుమతీనాథ్ కుసుమ్‌నగర్, రెండవ బహుమతి దానిమ్మ- థెంపన్ విత్తనములు లేనివి: కె. శంకరయ్య హైదరాబాద్ మొదటి బహుమతి, శ్రీమతి ఎం ఎస్. పటేల్ గడ్డిమల్కాపూర్ రెండవ బహుమతి. ఇతర రకములు: మన్సూర్ పటేల్ మన్సూరాబాద్ రెండవ బహుమతి, జి. వి చౌదరి పంజాగుట్ట ప్రత్యేకం. అరటిపండ్లు: ఎస్. పోచయ్య జామ్ బాగ్ మొదటి బహుమతి ఖలీబుద్దీన్ సైఫుద్దీన్ మురాద్‌నగర్, రెండవ బహుమతి, దానిమ్మ: శ్రీమతి టి. నాగలక్ష్మి శాంతినగర్ ప్రత్యేక బహుమతి.

ఫలములు (సంస్థలు)

కమలాలు: అనిస్టెంటు హార్టికల్చరిస్టు సంగారెడ్డి మొదటి బహుమతి. నిమ్మలు, నారింజలు: అనిస్టెంటు హార్టికల్చరిస్టు సంగారెడ్డి మొ బహుమతి, అనిస్టెంటు హార్టికల్చరిస్టు సంగారెడ్డి రెండవ బహుమతి. సపోటాలు రీజనల్ రీసర్చ్ స్టేషన్ రుద్రూర్ మొ. బహుమతి. బొప్పాయి: రీజనల్ రీసర్చ్ స్టేషన్ రుద్రూర్ మొ బహుమతి అరటి బనానా రీసర్చ్ స్టేషన్ తణుకు మొదటి బహుమతి బనానా రీసర్చ్ స్టేషన్ తణుకు రెండవ బహుమతి వ్యాపారస్తులచే సేకరించిన ఫలములు: ఎస్. పోచయ్య మొదటి బహుమతి, కొబ్బరి: ప్రూట్ రీసర్చ్ స్టేషన్ రామచంద్రాపురం ప్రత్యేక బహుమతి.

తొట్లలో పెంచిన కూరలు

టమాటో: ఇందిరా రాంబాబు సైదాబాద్ మొదటిబహుమతి, గుప్త ఇ. ఎమ్ ఇ. సెంటర్ రెండవ బహుమతి, వంగ: శ్రీ ఇందిరా రాంబాబు సైదాబాద్ మొదటి బహుమతి, శ్రీ బి. కె. కృష్ణమూర్తి కొత్త మలక్‌పేట రెండవ బహుమతి. క్యాబేజి: రాజేంద్రనగర్ అగ్రికల్చర్ రీసర్చ్ ఇనిస్టిట్యూట్ మొదటి బహుమతి.

1965 కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతులు

తెలుగులో శ్రీ రాయప్రోలుకు లభ్యం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 8

1965 సాహిత్య అకాడమీ బహుమతులకుగాను వివిధ భాషలలో పన్నెండు గ్రంథాలను అకాడమీకార్యవర్గం రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ అధ్యక్షతన సమావేశమై నిలోఫర్ ఆస్పత్రి సూపరెంటెండెంట్ రెండవ బహుమతి. కాలిఫ్లవర్: దిలీప్ సింగ్, ఇ ఎమ్. ఇ స్కూల్ మొ. బహుమతి. రాజేంద్రనగర్ అగ్రికల్చర్ రీసర్చ్ ఇన్స్టిట్యూటు రెండవ బహుమతి. నీల్ ఖోల్: నిలోఫర్ ఆస్పత్రి సూపరింటెండెంటు. మొదటి బహుమతి పబ్లిక్ ఇన్స్ట్రక్షన్ డైరెక్టర్ రెండవ బహుమతి. ఫెంచి చిక్కుడు: శోభారాణి మొ బహుమతి శ్రీ ఇందిరా రాంబాబు రెండవ బహుమతి. రాడిష్: దిలీప్‌సింగ్ మొదటి బహుమతి. ఎ. ఎస్. గుప్త. రెండవ బహుమతి, ఆకుకూరలు: రాజేంద్రనగర్ అగ్రికల్చర్ ఇనిస్టిట్యూటు రెండవ బహుమతి.

టేబుల్ అలంకరణ (ఫలములు, కూరలు, పంటలు)

ఎ. ఫలములలో శ్రీమతి మీర్ సాలార్ సుల్తాన్. ఫతేమంజిల్ మొదటి బహుమతి.

బి. కూరలలో: క్యాప్టన్ ఎ.ఎస్. గుప్త ఇ ఎమ్. ఇ. స్కూల్ మొదటి బహుమతి.

శ్రీమతి పుష్పప్రకాష్ లింగంపల్లి రెండవ బహుమతి.

సి. ద్రాక్షలలో: శ్రీమతి మీర్ సాలార్ సుల్తాన్ రెండవ బహుమతి,

ఇంటిలో తయారుచేసిన ఉత్పత్తుల సేకరణ (ప్రతిది 8 రకములు)

శ్రీ ఎస్ కె. సూద్, విజయనగర్ కాలనీ మొదటి బహుమతి శ్రీమతి సయ్యద్ ముకర్రమ్ అహమద్‌నగర్ రెండవ బహుమతి కుమారి ఇఫ్తికారున్నిసా కాంతినగర్ మొదటి బహుమతి శ్రీమతి సయ్యద్ ముకర్రమ్ రెండవ బహుమతి శ్రీ ఎస్ కె సూద్ విజయనగర్ కాలనీ. మొదటి బహుమతి. శ్రీమతి శకుంతలా నారాయణరావు హిమాయత్‌నగర్ రెండవ బహుమతి.

కుమారి ఇఫ్తికారున్నిసా మొదటి బహుమతి.

కుమారి కనీజ్ ఫాతిమా అహమద్ నగర్ రెండవ బహుమతి.

ప్రత్యేక బహుమతులు

1. శ్రీ ఇందిరా రాంబాబు సైదాబాద్ కాలనీ తొట్లలోని కూరలలోని లవణపదార్థముల పరిశోధనకై ప్రత్యేక బహుమతి.

2. పబ్లిక్ గార్డెన్ డైరెక్టర్ హైదరాబాద్.

సంచాలక కిచన్ గార్డెన్ ప్రదర్శనమునకు

దాక్షతోటల పోటీ

ఎ. పెద్దరకపు తోటలు

శ్రీ సూర్యనారాయణరాజు మొ. బహుమతి. శ్రీ సి. హెచ్. సత్యనారాయణరావు రెండవ బహుమతి, శ్రీ సుమతిమెహత రెండవ బహుమతి.

బి. మధ్యరకపు తోటలు

శ్రీ అబుల్ తైజ్ మహమ్మద్ అలీఖాన్ మొదటి బహుమతి శ్రీ నవాబ్ యూసుఫ్ అలీఖాన్ రెండవబహుమతి.

సి. చిన్నరకపు తోటలు

శ్రీ హైదర్ అలీ మీర్జా మొదటి బహుమతి శ్రీ పహమ్మద్ అలీ రెండవ బహుమతి.

కిచిన్ గార్డెన్స్

ఎ. ప్రజలచే పెంచబడినవి

శ్రీ జి. వి చౌదరి సోమాజిగూడ మొదటి బహుమతి. శ్రీ ఇందిరా రాంబాబు సైదాబాద్ రెండవ బహుమతి.

బి. ప్రభుత్వ శాఖలచే పెంచబడినవి

రాజేంద్రనగర్ రీజనల్ రీసర్చ్ ఇనిస్టిట్యూటు మొదటి బహుమతి, ప్రివెంటివ్ మెడిసిన్ ఇనిస్టిట్యూటు డైరెక్టర్ రెండవ బహుమతి.

సి. రక్షణశాఖచే పెంచబడినవి

బి. కంపెనీ ఇ. ఎం. ఇ. స్కూల్ తిర్మలగిరి మొదటి బహుమతి. హెడ్ క్వార్టర్స్ ఇ. ఎమ్. ఇ స్కూల్, తిర్మలగిరి, రెండవ బహుమతి.

డి. విద్యా సంస్థలచే పెంచబడినవి.

వి. సి. ఎస్. లాడ్జి ఉస్మానియా యూనివర్సిటీ మొదటి బహుమతి. హెడ్ మాష్టర్ బేసిక్ ట్రెయినింగ్ స్కూల్ ఖైరతాబాద్ రెండవ బహుమతి.

బహుమతులు గెల్చుకున్నవారు ఫిబ్రవరి 4వ తేదీ సా॥ 6-00 గంటకు వచ్చి తమ బహుమతులు స్వీకరించగలరు.

హోసూరుతాలూకాలో వర్జీనియాపొగాకు

మద్రాసు, ఫిబ్ర 8

మద్రాసురాష్ట్రంలోని హోసూరు తాలూకాలోనూ, మైసూరు,గుజరాత్ రాష్ట్రాల్లో కొన్ని ప్రాంతాల్లోనూ. వర్జీనియా తరగతిపొగాకు సాగును ప్రోత్సహించటానికిగాను భారతవ్యవసాయ పరిశోధనా సంస్థవారు ఆయా రాష్ట్ర ప్రభుత్వాల్తో సంప్రదింపులు జరుపుతున్నారు.

ఎంతోకాలముగా ఆంధ్రప్రదేశ్ వర్జీనియా తరగతి పొగాకు సాగుకు దేశంలో కీలకస్థానమైంది. ఇచ్చట సాగుచేయబడే వర్జీనియా పొగాకును ఇంగ్లండ్, జపాన్, రష్యా, బెల్జియమ్ దేశాలు ఎక్కువగా కొనుగోలు చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో పొగాకు సాగుకై నిర్దేశించబడిన భూములల్లో ఎకరానికి 60 పౌండ్ల పొగాకు సాగవుతున్నది. నాగార్జునసాగర్ డామ్ నిర్మాణంతో, వర్జీనియా పొగాకును సాగుచేసేభూములు సుమారు 60 లక్షల ఎకరాలవంతే ప్రధాన్యమివ్వటం జరుగుతుంది. కారణముగా పొగాకుఉత్పత్తి పడిపోవటమేగాకుండా మనకు లభించే ప్రద్రవ్యంగూడా తరిగిపోతుంది.

దేశంలో ఈ ఉత్పత్తి ప్రమాణము పడిపోకుండా అటు లభించే విదేశీద్రవ్యములో తరుగు ఏర్పడకుండా ఉండడానికి భారతవ్యవసాయ పరిశోధనా సంస్థవారు ఆ తరగతి పొగాకును దేశంలో వివిధ ప్రాంతాలలో సాగు చేయించడానికి సంకల్పించారు.

(యు పి. ఎస్.)

...

సాంఘిక సంక్షేమశాఖా మంత్రిణి పర్యటన

హైదరాబాదు, ఫిబ్రవరి 8

శ్రీమతి టి.ఎస్.సదాలక్ష్మి సాంఘిక సంక్షేమశాఖా మంత్రిణి ఫిబ్రవరి 6వ తేదీన హైదరాబాదునుండి నల్లగొండకు బయలుదేరి అక్కడ జిల్లా అధికారులను, అనధికారులను శాసనసభ శాసనమండలి సభ్యులను, పార్లమెంటు సభ్యులను కలుసుకుంటారు. తరువాత శ్రీమతి సదాలక్ష్మి ఖమ్మంలో అధికార, అనధికారులను, శాసనసభా, శాసనమండలి, పార్లమెంటు సభ్యులను కలుసుకొని ఆదేరోజు రాత్రి ఆమె రాజధాని చేరుకుంటారు.

ఆహారధాన్యాల పరిరక్షణోద్యమం

దేశ వ్యాప్తంగా నిర్వహణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

ఆహార ధాన్యాలను శాస్త్రీయ పద్ధతులలో నిలవచేసి, అది నష్టమైపోకుండా చూడవలసిన అవసరాన్ని గురించి రైతులకూ, వ్యాపారులకూ ప్రబోధించేందుకు భారత ప్రభుత్వం "ఆహార ధాన్యాల పరిరక్షణోద్యమా"న్ని ప్రారంభించింది, వివిధ పాఠశాలద్వారా యీవిషయమై ప్రచారం సాగించడం, దేశంలో వివిధ ప్రాంతాలలోని గోదాములూ, గిడ్డంగులలో క్రిమి నివారణౌషధాలను వాడుతూ ఆహార ధాన్యాలు పుచ్చిపోకుండా చూడడం-యివి యీ ఉద్యమంలో ప్రధానాంశాలు. ఈ ఉద్యమం దేశవ్యాప్తంగా నిర్వహించబడుతుంది.

ఈ ఉద్యమం తొలి దశలో ప్రతి రాష్ట్రంలోనూ కొన్ని నిర్దిష్ట ప్రాంతాలలో తెగులు నివారణ కార్యక్రమాలు అమలుజరుగుతాయి. ఆహార సాంకేతిక నిబ్బంది రాష్ట్ర ప్రభుత్వ అధికారుల సహకారంతో ఆహార ధాన్యాల గోదాములూ, గిడ్డంగులలో మిథైల్ బ్రోమైడ్, ఫాస్ఫోక్సిన్ వంటి రసాయనికాలను వాడుకచేసి క్రిమినివారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

పురుగులూ, ఎలుకల మూలకంగా ఆహార ధాన్యాలు నష్టమైపోతున్నాయనీ, దేశంలో ప్రస్తుతం ఆహార పరిస్థితి క్లిష్టంగా వున్నందున, ఆహార ధాన్యాలు నష్టమైపోకుండా చూడడం మన తక్షణ కర్తవ్యమనీ, అందుకై "ఆహార ధాన్యాల పరిరక్షణోద్యమాన్ని" నిర్వహించాలనీ సూచిస్తూ, కేంద్ర, ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం యిటీవల రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఒక లేఖ వ్రాశారు.

...

వీధి మంగలులపై పన్ను

విజయవాడ, ఫిబ్ర 8

వీధులలో తమ వృత్తి చేసుకునే మంగలులపైసాలీనా రు. 15లకు పన్ను ఫీజు విజయవాడలో ఇక నుండివసూలు చేయబడుతుంది నేడు విజయవాడ మున్సిపాలిటీ ఈ నిర్ణయాన్ని తీసుకున్నది.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

కార్యదర్శి కార్యాలయం

తేది: 3-2-1966

మంగళవారం 8 ఫిబ్రవరి 1966 పగలు 8 గంటలకు దారుషఫా లోని మున్సిపల్ కార్పొరేషన్ హాలులో వాయిదాపడినట్టి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం జరుగుతుంది. అందు 1966-67 సంవత్సరపు హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెటుపై స్టాండింగ్‌కమిటి సిఫారసులు పరిశీలింపబడుతాయి.

కార్యదర్శి

10వ సంయుక్త వారం

ప్రభాత్ (హైదరాబాద్) ప్యారడైజ్ (సికింద్రాబాద్)

రోజు 8 ఆటలు: 1-45, 5-45, 9-30

రామా (వరంగల్) అశోక్ (నిజామాబాద్) శ్రీ వెంకటలక్ష్మి (ఖమ్మం)

శ్రీ కిష్ణమహాల్ - నాగార్జునసాగర్

-ఎస్. ఎస్. ఏ. పి. రిలీజ్

8వ సంయుక్త వారం

కిరన్ ప్రొడక్షన్స్:

నీలాఆకాష్

(ఈస్ట్‌మన్ కలర్)

నిర్మాత మరియు దర్శకుడు: రాజేంద్రభటియా సంగీతం: మదన్ మోహన్ కథ: మోహన్ కుమార్

తా: ధర్మేంద్ర, మాలాసిన్హా, మెమమూర్, శశికళ, రాజ్ మెహర, సులోచన, మదన్‌పురి.

ప్యాలెస్ హైద్రాబాద్ * మినర్వా సికింద్రాబాద్

రోజు 8 ఆటలు: 9-00, 6-15, 9-30

మరియు

పిక్చర్ ప్యాలెస్ నిజామాబాద్	లిబర్టీ నాందేడ్	రఘువీర్ చిత్రమందిర్ పర్భణి	అప్సరా ఔరంగాబాద్
న్యూమదన్ గుల్బర్గా	చిత్రలేఖ బీదర్	విజయటాకీస్ హన్మకొండ	విజయ లాతూర్

—కపూర్ చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్

Edited printed and published by N. Narothama Reddy M. A. for the Golkonda Publications Ltd at Golkonda printing press Hyderabad

నేటి రాత్రి నేటి రాత్రి

రాహత్ మహల్ - ముషీరాబాద్

అశోక్ మూవీస్:

సుమంగళి

దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు

ప్రతిరోజు 3 ఆటలు. 2-30, 6-00, 9-30

తా: ఏ. నాగేశ్వరరావు, సావిత్రి, జగ్గయ్య, రేలంగి.

శ్రవణపేయమైన సంగీత సమ్మేళనంతో నిండిన వినోదాత్మక చిత్రం

కలకత్తా, బొంబాయి నగరములలో ప్రేక్షకుల హృదయాలకు హత్తుకున్న నౌషాదు సంగీతంతో

ఎస్. ఎస్. ఐ. ఫిలిమ్స్:

సాజ్ ఔర్ ఆవాజ్

(ఈస్ట్‌మన్ కలర్)



తా: జాయ్‌ముఖర్జీ, సైరాబాను.

కన్హయ్యలాల్, సరంజన్ శర్మ, సింధు, అనిత్ సేన్, లీలామిశ్ర, సబితా ఛటర్జీ, కుమారి పద్మ, ముమ్‌తాజ్ బేగమ్.

దర్శకత్వం: సుబోధ్ ముఖర్జీ సంగీతం: నౌషాద్

పాటలు: ఖుమర్ జారాబన్‌కవి

తదుపరి మార్పు:

రాయల్ హైదరాబాదు ఆషా హైదరాబాదు నటరాజ్ సికింద్రాబాదు

— ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

నేడే మ॥ 12-30 కు గొప్ప విడుదల

దారాసింగ్ నటననుచూచి ఆనందించండి

కనీ, వినీ ఎరుగని, మల్లయుద్ధపు సాహస కృత్యాల తిలకించండి.

కె. ఆర్. ఫిలిమ్స్:

రుస్తుమే హింద్

K.R. FILMS PRESENT

RUSTOM-E-HIND

PRODUCED BY KEDAR KAPUR + R.S. SHARMA MUSIC HANSRAJ BAHL DIRECTED BY KEDAR KAPUR

తా॥ దారాసింగ్, ముమ్‌తాజ్, కె. యన్. సింగ్, శ్యామ్‌కుమార్, మోహన్ చోటి, మారుతి, హెలెన్.

దర్శకత్వం: కేదార్ కపూర్ సంగీతం: హన్సరాజ్ బెహల్

రాయల్ హైదరాబాద్ మనోహర్ సికింద్రాబాద్

శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

—సిసి కార్పొరేషన్ రిలీజ్